భావము : నేను ఎన్నో కోట్ల జన్మలెత్తినా శాంతి – క్షమాగుణం లేకపోతే యీ జన్మే దండగ. నా చిత్తం మహాక్రాంతమయింది. బాబా! నన్నీ మోహవారిధిలో నుండి రక్షింపచేసి పరమశివుని వలన దహింపబడిన కాముడు మరల జీవించి వచ్చి నన్ను మోహ పరవశునిగావిస్తున్నాడు. పరమశివా! సమర్థ సాయీ! వాడిబారిని బడకుండా పరమశివా! సమర్థ సాయీ! వాడిబారిని బడకుండా నన్ను రక్షించు 2. సర్వత్రా దురాశాపాశం ఆక్రమించుకొంది. నా మనస్సు స్థిమితంగా లేదు. శ్రీసాయి! సద్గురూ ! నాకిప్పుడు మీ చరణాలే శరణాలు 3. గార్ధభాలకు చూడిన పెంటలంటే ఎంతో సంతోషం పొందుతాయి. అలాగే నాకు యీ మాయా ప్రపంచమన్న ఎంతో మక్కువ 4. మాతృమూర్తి ఉగ్గుపాలతో శరీర పోషణకు చేదును కలిపి యిచ్చినట్లు మీదయ శాంతి క్షమలను ప్రసాదించుగాక! 5. గురువర్యా! ప్రాపంచిక వాసనలలో చిక్కకుండా మీ కరుణతో దానిని చక్కదిద్దండి. నాకు తల్లివీ, తండ్రివి, గురువు, దేవుడవీ కాననీకు నానమస్సుమార్పణ 6. నాకు యిష్టమైనదేదో! శ్రేయో మార్గాన్ని యేది చూపిస్తుందో! నాకు మాత్రం తెలీదు. నేను తెలిసికొనదగినచో దాని మీద నా హృదయముండదు. అందువలన మీరే నాకు శరణ్యం. మీపాదలకు నావందనములు (7) నాకు యోగ్యత చేకూర్చేదానిని తమను అడిగే యోగ్యత కూడా నాకు లేదు. బాలుడైన కుమారుడు తండ్రికి శిక్షణీయలేదు కదా! అందువల్ల యీ దాసగణు చింతలను నివారించండి. మీకు నా నమస్సుమాలు, 8. అక్కడ భిక్షమెత్తే భిక్షగాళ్ళు, దయతో ధర్మం చేయడం మంచిది. ప్రేమతో అడగకుండా పెట్టడం వేరుగా ఉంటుంది కదా! ఎప్పుడూ అడగడం మంచిది కాదు గదా? ప్రతి కున్నంతకాలం శ్రద్ధా భక్తి విశ్వాసాలతో ఉన్నచో నీ ప్రేమ నాకు లభిస్తుంది. యీ శరీర రథం నడాలన్న ధన ఇంధనం అవసరమే. కాని ధనమే ప్రధాన సాధనం కాదు.



సప్తాహ పారాయణ విధానం

1. ఈ గ్రంథమును 1 రోజులో పారాయణం చేయవచ్చును.
2. ఈ గ్రంథమును 2 లేక 3 రోజులలో కూడా పారాయణం చేయవచ్చును.
3. ఈ గ్రంథమును సప్తాహ (7 దినములు) పారాయణ చేయగలరు.

గురువారము నాడు ఖచ్చితముగా ప్రారంభించగలరు.

1వ రోజు	-	26 అధ్యాయము	-	భక్తసారామృతం
2వ రోజు	-	31 అధ్యాయము	-	భక్తలీలామృతం
3వ రోజు	-	32 అధ్యాయము	-	భక్తలీలామృతం
4వ రోజు	-	33 అధ్యాయము	-	భక్తలీలామృతం
5వ రోజు	-	52 అధ్యాయము	-	భక్తలీలామృతం
6వ రోజు	-	53 అధ్యాయము	-	భక్తసారామృతం
7వ రోజు	-	57 అధ్యాయము	-	సంత్ కథామృతం

4. పారాయణ పూర్తి అయిన పిదప శ్రీసాయిబాబాకు దక్షిణను

ఓం శ్రీసాయిరాం (శ్రీసాయిబాబా తత్త్వ ప్రచారమాసపత్రిక)
4-7-84, కొరిటెపాడు, **గుంటూరు - 7.**
రూ. 100/- లేదా రూ. 54/- (గురు దక్షిణగా) పంపగలరు.

ఈ గ్రంథము గురించి

దాసగణు మహరాజు తన జీవిత కాలములో సంత్ కథామృతమును, భక్తలీలామృతము భక్త సారామృతము మొదలగు పుస్తకములను రచించెను. ఆ పుస్తకములలో కొన్ని అధ్యాయములును శ్రీ సాయిబాబా గురించి అత్యంత అద్భుతముగా వ్రాసెను. ఇలా వ్రాసిన అధ్యాయములను బాబాగారు ద్వారకామాయిలో, సజీవముగా వున్నప్పుడు పారాయణ చేసేవారు. మొట్టమొదటలో భీమాజీపాటిల్ శ్రీసాయి సత్యవ్రతమును ప్రారంభించి దాసుగణుచే వ్రాయబడిన ఈ 7 అధ్యాయములను వ్రత కథలుగా పారాయణ గావించేవారు. దాసగణు మహరాజు బాబా తత్త్వాన్ని మొట్టమొదటిగా ప్రపంచానికి తెలియజేసిన ధన్యుడు. ఈ 7వ అధ్యాయములలోని బాబా లీలలను మరాఠీ రాష్ట్రములో వీధి వీధిన పర్యటించి భజనలు, సంకీర్తలు, హరికథలు ద్వారా శ్రీసాయిబాబా దివ్యమహిమలను భక్తుల హృదయాలలో నాటినారు. ఇంతవరకు తెలుగులో ఇటువంటి పుస్తకము రాలేదు. శ్రీ దాసుగణు రచించిన శ్రీసాయి సచ్చరిత్రతో పాటు శ్రీ సాయినాధ స్తవన మంజరి కూడ అందజేయుచున్నాము.

శ్రీ సాయినాథ అష్టోత్తర శతనామావళిః

ఓం శ్రీసాయినాథాయ నమః
ఓం లక్ష్మీనారాయణాయ నమః
ఓం కృష్ణరామశివ మారుత్యాది
రూపాయ నమః
ఓం శేషశాయినే నమః
ఓం గోదావరీతట షిర్డీవాసినే నమః
ఓం భక్త హృదాలయాయ నమః
ఓం సర్వహృదాలయాయ నమః
ఓం భూతావాసాయ నమః
ఓం భూత భవిష్యద్భావ
వర్జితాయ నమః
ఓం కాలతీతాయ నమః
ఓం కాలాయ నమః
ఓం కాలకాలాయ నమః
ఓం కాలదర్ప దమనాయ నమః
ఓం మృత్యుంజయాయ నమః
ఓం అమర్త్యాయ నమః
ఓం మర్త్యా భయ ప్రదాయ నమః
ఓం జీవాధారాయ నమః
ఓం సర్వాధారాయ నమః
ఓం భక్తావన సమర్థాయ నమః
ఓం భక్తావన ప్రతిజ్ఞాయ నమః
ఓం అన్న వస్త్రదాయ నమః
ఓం ఆరోగ్య క్షేమదాయ నమః
ఓం ధనమాంగల్య ప్రదాయ నమః
ఓం బుద్ధి సిద్ధిప్రదాయ నమః
ఓం పుత్ర మిత్ర కళత్ర
బంధుదాయ నమః
ఓం యోగ క్షేమ వహాయ నమః

ఓం ఆపద్బాంధవాయ నమః
ఓం మార్గబాంధవే నమః
ఓం భుక్తిముక్తి
స్వర్గాపవర్గదాయ నమః
ఓం ప్రియాయ నమః
ఓం ప్రీతి వర్ధనాయ నమః
ఓం అంతర్యామినే నమః
ఓం సచ్చిదాత్మనే నమః
ఓం నిత్యానందాయ నమః
ఓం పరమసుఖదాయ నమః
ఓం పరమేశ్వరాయ నమః
ఓం పరబ్రహ్మణే నమః
ఓం పరమాత్మనే నమః
ఓం జ్ఞాన స్వరూపిణే నమః
ఓం జగతః పిత్రే నమః
ఓం భక్తానాం మాతృ దాతృ
పితా మహాయ నమః
ఓం భక్తా భయ ప్రదాయ నమః
ఓం భక్త పరాధీనాయ నమః
ఓం భక్తానుగ్రహకారకాయ నమః
ఓం శరణాగత వత్సలాయ నమః
ఓం భక్తి శక్తి ప్రదాయ నమః
ఓం జ్ఞాన వైరాగ్య ప్రదాయ నమః
ఓం ప్రేమప్రదాయ నమః
ఓం సంక్షయహృదయ దౌర్బల్య –
పాపకర్మ వాసనాక్షయకరాయనమః
ఓం హృదయగ్రంథి భేదకాయనమః
ఓం కర్మ ధ్వంసినే నమః
ఓం శుద్ధసత్వ స్థితాయ నమః

ఓం గుణాతీత గుణాత్మనే నమః
ఓం అనంతకల్యాణ గుణాయ నమః
ఓం అమిత పరాక్రమాయ నమః
ఓం జయినే నమః
ఓం దుర్ధర్షాక్షోభ్యాయ నమః
ఓం త్రిలోకేషు అవిఘాత
గతయే నమః
ఓం అశక్య రహితాయ నమః
ఓం సర్వశక్తిమూర్తయే నమః
ఓం సురూప సుందరాయ నమః
ఓం సులోచనాయ నమః
ఓం బహురూప
విశ్వమూర్తయేనమః
ఓం అరూపావ్యక్తాయ నమః
ఓం అచింత్యాయ నమః
ఓం సూక్ష్మాయ నమః
ఓం సర్వాంతర్యామినే నమః
ఓం మనోవాగతీతాయ నమః
ఓం ప్రేమమూర్తయే నమః
ఓం సులభ దుర్లభాయ నమః
ఓం అసహాయ సహాయాయ నమః
ఓం అనాథనాథ దీనబాంధవే నమః
ఓం సర్వభార భృతే నమః
ఓం అకర్మానేక కర్మసుకర్మణే నమః
ఓం పుణ్యశ్రవణకీర్తనాయ నమః
ఓం తీర్థాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం సతాంగతయే నమః
ఓం సత్పరాయణాయ నమః
ఓం లోకనాథాయ నమః
ఓం పావనానఘాయ నమః

ఓం అమృతాంశవే నమః
ఓం భాస్కర ప్రభాయ నమః
ఓం బ్రహ్మచర్య తపశ్చర్యాది
సువ్రతాయ నమః
ఓం సత్యధర్మ పరాయణాయ నమః
ఓం సిద్దేశ్వరాయ నమః
ఓం సిద్ధ సంకల్పాయ నమః
ఓం యోగేశ్వరాయ నమః
ఓం భగవతే నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం సత్పురుషాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం సత్యతత్త్వ బోధకాయ నమః
ఓం కామాదిషడ్వైరి ధ్వంసినే నమః
ఓం అభేదానందాను
భవప్రదాయనమః
ఓం సర్వమత సమ్మతాయ నమః
ఓం శ్రీ దక్షిణా మూర్తయే నమః
ఓం శ్రీ వేంకటేశ రమణాయ నమః
ఓం అద్భుతానంత చర్యాయ నమః
ఓం ప్రపన్నార్తి హరాయ నమః
ఓం సంసార సర్వదుఃఖ
క్షయకరాయనమః
ఓం సర్వవిత్సర్వతో ముఖాయనమః
ఓం సర్వాంతర్బహిస్థితాయ నమః
ఓం సర్వమంగళ కరాయ నమః
ఓం సర్వాభీష్ట ప్రదాయ నమః
ఓం సమరస సన్మార్గ
స్థాపనాయ నమః
ఓం సమర్థ సద్గురు
శ్రీ సాయినాథాయ నమః

శ్రీ సాయి మహిమ్నా స్తోత్రము - ఉపాసనీ బాబా

సదాసత్స్వరూపం చిదానందకందం
జగత్సంభవస్థాన సంహార హేతుమ్।
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం,
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్॥
భవధ్వాంత విధ్వంస మార్తండ మీడ్యం
మనోవాగతీతం మునిర్ధ్యాన గమ్యమ్।
జగద్వ్యాపకం నిర్మలం నిర్గుణంత్వాం,
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్
భవాంభోధి మగ్నార్ధి తానాం జనానాం
స్వపాదాశ్రితానాం స్వభక్తి ప్రియాణాం
సముద్ధారణార్థం కలౌసంభవంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్.
సదానింబ వృక్షస్యములాధి వాసాత్
సుధాస్రావిణం తిక్త మప్య ప్రియంతం
తరుంకల్ప వృక్షాధికం సాధయంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్
సదాకల్పవృక్షస్యతస్యాధిములాధ్విమూలే
భవద్భావబుద్ధ్యా సపర్యాదిసేవామ్
నృణాం కుర్వతాంభక్తి ముక్తిప్రదంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్
అనేకాశృతాఽతర్క్యలీలా విలాసైః
సమావిష్కృతేశాన భాస్వత్ప్ర భావమ్
అహంభావహీనమ్ ప్రసన్నాత్మభావమ్
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్
సతాం విశ్రమారామ మేవాభిరామమ్

సదా సజ్జనై సంస్తుతం సన్నమద్భిః
జనామోదదం భక్త భద్ర ప్రదంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్
అజన్మాద్య మేకం పరంబ్రహ్మసాక్షాత్
స్వయం సంభవం రామమేవావ తీర్ణమ్
భవద్దర్శ నాత్సంపునీత ప్రభోఽహం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్
శ్రీ సాయీశకృపానిధేఽఖిలనృణాం సర్వార్థ సిద్ధి ప్రదం
యుష్మత్పారజః ప్రభావమతులం దాతాపివక్షాఽక్షమః
సద్భక్త్యాశ్శరణం కృతాంజలి పుటః సంప్రాప్తితోఽస్మిన్ ప్రభో
శ్రీమత్సాయి పరేశ పాదకమలానాన్యచ్ఛరణ్యంమమ
సాయిరూపధర రఘోత్తమం
భక్తకామ విబుధ ద్రుమం ప్రభుమ్
మాయయోపహత చిత్త శుద్ధయే
చింతయా మ్యహ మ్మహర్నిశం ముదా
శరత్సుధాంశు ప్రతిమప్రకాశనం
కృపాతపత్రం తవసాయినాథం
త్వదీయపాదాబ్జ సమాశ్రితానాం
స్వచ్ఛాయయా తాప మపాకరోతు
ఉపాసనాదైవతవసాయినాథ
స్తవైర్మయోపాసనినాస్తుత్వస్త్వమ్
రమేన్మనోమే తపాదయుగ్మే
భృంగో యదాబ్జే మకరందలుబ్ధః
అనేక జన్మార్జితపాప సంక్షయో
భవేద్భవత్పాద సరోజ దర్శనాత్
క్షమస్వసర్వానపరాధ పుంజకాన్
ప్రసీదసాయీశ సద్గురోదయానిధే

శ్రీసాయినాథ చరణామృత పూర్ణచిత్తా
త్వత్పాద సేవనరతాత్సతంచ భక్త్యా
సంసారజన్మ దురితౌఘ వినిర్గ తాస్తే
కైవల్య ధామపరమం సమవాప్నువంతి
స్తోత్రమే తత్పఠే ద్భక్త్యా యోన్నరస్తన్మనాసదా
సద్గురోః సాయినాథస్యకృపాపాత్రంభవేధ్రువమ్

తాత్పర్యము : 1. సచ్చిదానంద స్వరూపా ! జగదుత్పత్తి హేతువా ! భక్తుల మనోకోరికలననుసరించి నీవు మానవదేవమున గాన్పింతువు ఈశ్వరా! శ్రీ సాయినాథా ! నీకు వందనము. 2. అజ్ఞాన చీకటినంతము చేయు భాస్కరుడవు మనోవాక్కుల కందని వాడవు. మునీంద్రులకు తపోశక్తిలోనే దర్శనమిచ్చువాడవు. సద్గురుడవగు శ్రీ సాయికి సమస్యులు. 3. అజ్ఞానమున మునిగిన వారిని కలియుగమున ఉద్ధరించుటకు పుట్టిన ఈశ్వరునకు వందనము. 4. చేదునే ఎల్లప్పుడూ యిచ్చెడి వేపవృక్ష మూలమున నివసించి దానిని కల్పవృక్షము కన్న మిన్నగా చేసిన నీకు వందనము. 5. సదా సృష్టి మూలమున నిలిచి మాయా మానవరూపము దాల్చి సకల సేవలు యొనరించిన భక్తులకు సర్వభాగ్యము లిచ్చు నీకు వందనము. 6. ఎప్పుడూ ఎవ్వరూ వినని, కనని, లీలా కళలతో పుట్టి మహా జ్యోతి స్వరూపుడనైనా గర్వము గనని ఆత్మశక్తినందు నీకు వంనము. 7. మహిమ గలవారికి విశ్రమస్థానమై సజ్జన కీర్తన సమస్సులు అందుకొని జనసంతోష మొసగి భక్తా2భయ ప్రదాతవగు ఈశ్వరునకు వందనము. 8. జనరహితుడు. అద్వితీయుడు, శ్రీరాఘవునిబోలి యధేచ్ఛ చేతనవతరించి సాక్షాత్పర బ్రహ్మమగు మీ సందర్శనముననే పవిత్రులగుమేము నీకు వందనము లర్పించు చున్నాము. 9. కరుణా వరుణాలయా ! చతుర్విధ పురుషార్థములను సర్వ జనులకు సమకూర్చు తమ పాదధూళిని బ్రహ్మకూడా వర్ణన మొనరించలేదు. అట్టి మీకు నమస్సులర్పించి శరణందితిని. నాకు శ్రీ సాయీశ్వరుని చరణములు తప్ప వేరే శరణమే లేదు. 10. శ్రీ సాయి రూపుడగు రామచంద్రుని, భక్తజన సంకల్పకమైన వానిని మాయాకలిత మనస్సు పరిశుద్ధమగుటకు నిత్యమూ ఆనందధ్యానము చేయుదును. 11.

శరత్కాల చంద్రునివంటి వెలుగుగల ఓ సాయీశ్వరా ! తమ పాదాశ్రిత భక్తజనులకు ఆత్మానంద ఛత్రమువేని అన్ని విధ పాపములు బాపండి. 12. ఓ ఉపాసనా దేవమూర్తీ ! ఉపాసనతో నాలవలన మీరు కీర్తింపబడిరి. తేనెయందు గల ప్రీతిగల మనస్సుతో తుమ్మెద కనులముందు నిలిచినట్లు నా మృధయం యెల్లవేళలా మీ పాదయుగమున నుండుగాక ! 13. హే సాయీశ్వరా ! సద్గురూ ! తమ పవిత్ర పాదకములద్వయ దర్శనము వలన ఎన్నో జన్మముల పాప పరిహార మగునట్లు కటాక్షింపుడు. 14. ఓ గురువర్యా ! ఎల్లవేళలా భక్తిభావమున మిమ్ము కీర్తిస్తూ మీ పాదామృతము వలన పవిత్ర మనస్సు గలవారు సంసార పాప విముక్తులై శ్రీ కైవల్య మందెదరు. 15. ఏ మానవులు సదా ఈ స్తోత్రమును పఠింతురో వారి హృదయములు నిర్మిలమగు శ్రీ సాయీశ్వరుని కరుణకు పాత్రులగును.

శ్రీ సాయి హారతులలో

కాకడ ఆరతి నందు - శ్రీ దాసగణు

1. సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకాపాలన్ కరనా
సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకాపాలన్ కరనా
జానాతుమనే జగత్ప్రసారా సబహీఝూట్‌జమానా
జానాతుమనే జగత్ప్రసారా సబహీఝూట్‌జమానా
సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకా పాలన్‌కరనా
సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకా పాలన్‌కరనా
మై అంధాహూబందా ఆపకాముఝుసే ప్రభుదిఖలానా
మై అంధాహూబందా ఆపకాముఝుసే ప్రభుదిఖలానా
సాయి రహమ్‌నజర్‌కరనా బచ్చోంకా పాలన్ కరనా

సాయి రహమ్‌నజర్‌కరనా బచ్చోంకా పాలన్ కరనా
దాసగణూకహే అబ్‌క్యాబోలూ థక్‌గయీమేరీరసనా
దాసగణూకహే అబ్‌క్యాబోలూ థక్‌గయీమేరీరసనా
సాయిరహమ్ నజర్‌కరనాబచ్చోంకా పాలన కరనా
సాయిరహమ్ నజర్‌కరనాబచ్చోంకా పాలన కరనా

తాత్పర్యము : ప్రభూ తమరు మా మీద కరుణా కటాక్షము లుంచవలెను. మీ సంతానమగు మమ్ము పరిపాలించాలి. ఓ సర్వాంతర్యామీ! ఈజగమంతా సత్యము కాదని తమకు తెలియును. (2మార్లు) మరేమి మాట్లాడగలను? నావాక్కు మూగపడింది. అనుచుండె నీ దాసుడు. (2సార్లు)

రామ్ నజర్‌కరో, అబ్‌మోరేసాయీ
తుమబీన నహీముఝే మాబాప్‌భాయీ – రామ్ నజర్‌కరో
మై అందాహూ బందా తుహ్మారా–మై అందాహూ బందా తుహ్మారా
మైనాజానూ, మైనాజానూ–మైనాజానూ – అల్లాఇలాహి
రామ్‌నజర్ కరో రామ్ నజర్ కరో అబ్‌మేరా సాయీ
తుమబీన నహీముఝే మాబాప్‌భాయీ – రామ్ నజర్‌కరో
రామ్‌నజర్ కరో రామ్ నజర్ కరో
ఖాలీ జమానా మైనే గమాయా మైనే గమాయా
సాథీఆఖిర్‌కా సాథీఆఖిర్ఆ–సాదీకాఖిర్ కా కియానకోయీ
రామ్ నజర్ కరో రామ్ నజర్ కరో అభ్ మోరే సాయీ
తుమబిన నహీ ముఝే మాబాప్ భాయీ
రామ్ నజర్ కరో రామ్ నజర్ కరో
అప్‌నేమస్‌జిద్‌కా జాడూగనూహై
అప్‌నేమస్‌జిద్‌కా జాడూగనూహై
మాలిక్ హమారే మాలిక్ హమారే
మాలిక్ హమారే – తుమ్ బాబాసాయీ
రామ్‌నజర్‌కరో రామ్‌నజర్‌కరోఅబ్‌మే నేసాయీ
తుమబిననహీ ముఝేమాబాప్ భాయీ

రాహమ్ నజర్ కరో రహమ్‌నజర్‌కరో

తాత్పర్యము : నా శ్రీ సాయీశ్వరో ! వేంటనే తమ కరుణాదృష్టిని నాపై బరపుము. తండ్రీ, సోదరులూ, నాకు నీవే (2 సార్లు) నేను అజ్ఞానిని నీ దాసుడను. అల్లాహే=దేవుడు ఇలాహి=సత్యము. నాకివేమీ తెలియవు. నా జీవిత మంతయూ వ్యర్థం చేసికొన్నాను. నీవు తప్ప నాకు తోడు చివరవరకూ యొవరూ లేరు. ఈ దాస భక్తుడు మీ మసీదును తుడిచిన చీపురుకట్ట మాత్రమే శ్రీ సాయిగురూ ! నీవే నా ప్రభువువు.

మధ్యాహ్న ఆరతి నందు

శిరిడి మాఝే పండరిపురసాయిబాబారమావర
బాబారమావర – సాయిబాబారమావర
శుద్ధభక్తిచంద్ర భాగా – భావపుండలీకజాగా
పుండలీక జాగా – భావపుండలీకజాగా
యహోయాహో అవఘే జన – కరూబాబాన్సీవందన
సాయిసీవందన – కరూబాబాన్సీ వందన
గణూహ్మణే బాబాసాయీ – దావపావమాఝే ఆఈ
పావమాఝే ఆఈ – దావపావమాఝే ఆఈ

తాత్పర్యము : శిరిడీ క్షేత్రము నాకు పండరీపురము. సాయియే నాకు లక్ష్మీనాధుడు. 2. పవిత్ర భక్తియే చంద్రభాగానది భక్తియే శ్రీ పుండరీకము. 3. అందరూ రండి. శ్రీ సాయికి వందన లర్పించండి. 4 గణూ చెప్పు చున్నాడు. శ్రీ సాయిమాతా ! నన్ను రక్షింపగా రక్షింపగా పరుగెత్తి రావయ్యా! అని (కర్పూరము వెలించి)

పారాయణ విధులు

1. శ్రీ సాయి ఫోటోగాని, శ్రీ సాయి విగ్రహము వుంటే చాలా మంచిది.
2. తూర్పు దిక్కుగా (ఈశాన్యం వైపు) కూర్చుని పారాయణ చేసిన చాలా మంచిది.
3. పసుపు వస్త్రములు ధరించి పారాయణ చేసిన చాలా శ్రేష్ఠము.
4. పారాయణ శ్రద్ధతో జాగ్రత్తగా చేయాలి.
5. పారాయణ కాగానే నైవేద్యం సమర్పించాలి.
6. పారాయణ కాగానే రూ. 11/- దక్షిణ షిర్డి తప్పక పంపాలి.
7. శ్రీ సాయిబాబా మీద ధ్యాస వుంచి చదవాలి. వేరే ఆలోచన చేయరాదు.
8. "అన్యధా శరణం నాస్తి" అను భావనతో చేసిన విశేష ఫలితములు వుండును.
9. షిర్డి ప్రయాణపు సామాగ్రిలో ఈ పుస్తకము తప్పనిసరిగా వుంచవలెను.
10. ఇతర ప్రయాణాలలో ఈ పుస్తకము తీసుకొని వెళ్ళవలెను.
11. ఎల్లవేళలా, ఈ గ్రంథమును మీవద్ద ఉంచిన మంచిది.

సప్తాహ పారాయణ నియమములు (7 రోజులు పారాయణ)

1. ఒక గురువారం ప్రారంభించి బుధవారం ముగించవలెను.
2. గురుపౌర్ణమి 6 రోజులు ముందుగా ప్రారంభించి గురుపౌర్ణమినాడు ముగించవలెను.
3. శ్రీరామనవమి 6 రోజులు ముందుగా ప్రారంభించి శ్రీరామ నవమి నాడు ముగించవలెను.
4. విజయదశమి మరుసటి తిథి ఏకాదశి ముందుగా దేవీనవరాత్రులతో ప్రారంభించి శ్రీసాయి పుణ్యతిథినాడు ముగించవలెను.
5. దత్త జయంతి 6 రోజులు ముందుగా ప్రారంభించి దత్తజయంతి నాడు ముగించవలెను.

పాటించవలసిన నియమములు

1. ఏ వయస్సులో ఉన్నవారైనా స్త్రీలు, పురుషులు ఈ పారాయణ చేయవచ్చును.
2. పారాయణ ఆరంభించే రోజు శిరస్నానం చేయాలి.
3. పగలు నిద్రపోరాదు.
4. మధ్యాహ్నాం 12 గంటల లోపుగా పారాయణ ప్రారంభించాలి. ఉదయం నుండి ఉపవాసం చేయాలి.
5. పారాయణ చేసే రోజున మధ్యమాంసాదులు ముట్టరాదు.
6. ప్రతి సంవత్సరం గురు పూర్ణిమ రోజున పారాయణ చేయవచ్చును.
7. ప్రతి మాసములో ఒక గురువారం నాడుగాని, ఏకాదశి తిథియందు గాని పూర్ణిమ తిథి యందు పారాయణ చేయవచ్చును.
8. కనీసం సం॥లో ఒకసారి అయినా శ్రీసాయిబాబా పుణ్యతిథి యందు యీ పారాయణ చేసిన చాలా అద్భుత ఫలితములు ఇచ్చును.
9. ప్రత్యేకముగా ఒక సంకల్పాన్ని సాధించదలచుకున్న వారు ప్రతి గురువారం 5 వారాలు వరుసగా పారాయణ చేయాలి.

   (ఆటంకం కలిగిన యెడల ఆ వారము మినహాయించి తదుపరి వారము కొనసాగించవచ్చును.)

శ్రీ సాయి సచ్చరిత్ర ఎన్నిమార్లు పారాయణ చేయాలి?

1. 1 మారు	మానశ్శాంతి	టెంకాయ
2. 3 మార్లు	భయాలు తొలగుట	ద్రాక్షపండ్లు
3. 5 మార్లు	కార్యసిద్ధి	దద్ధోజనం
4. 11 మార్లు	సంతాన ప్రాప్తి	శెనగలు
5. 21 మార్లు (వివాహమునకు)	నవగ్రహదోష నివృత్తి	పులిహోర
7. 54 మార్లు (ఋణపీడానివారణ)	ప్రత్యేక సంకల్పం కొరకు	ప్రతి గురువారం పొంగలి
8. 108 మార్లు	శ్రీసాయి దర్శనము	పాలకోవా
9. 7 మార్లు	కుజదోష నివృత్తి (సంతానం, వివాహం)	కంది పప్పుతో వంటకాలు
10. 19 మార్లు	శనిదోషనివృత్తి (ఏలనాటి, శనిమహర్దశ)	నువ్వుండలు నువ్వు జీడీలు
11. 18 మార్లు	సర్వదోషనివృత్తి	మినపగారెలు
12. 9 మార్లు	ధనలాభము కొరకు	నేతితో పాయసం

శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ చేయవలసిన పర్వదినములు

1. జనవరి 1వ తేది (ఆంగ్లసంవత్సరాది)
2. మకర సంక్రాంతి
3. మహాశివరాత్రి
4. ఉగాది
5. శ్రీరామనవమి
6. శ్రీ హనుమజ్జయంతి
7. తొలిఏకాదశి
8. గురుపూర్ణిమ
9. వినాయక చవితి
10. విజయదశమి
11. విజయదశమి మరుసటితిథి ఏకాదశి (శ్రీసాయిపుణ్యతిథి)
12. దీపావళి
13. దత్తజయంతి
14. ముక్కోటి ఏకాదశి
15. సుబ్రహ్మణ్య షష్ఠి
16. రథ సప్తమి
17. అనఘాష్టమి తిథి
18. గురువారంతో అమావాస్య
19. గురువారంతో పూర్ణమి
20. గురువారంలో ఏకాదశి
21. గురువారంలో మాసశివరాత్రి
22. శని త్రయోదశి
23. మొహరమ్
24. బక్రీద్
25. క్రిస్టమస్



పారాయణ చేయవలసిన ప్రదేశములు

1. షిరిడి పుణ్యక్షేత్రము. (పారాయణ మండపము నందు)
2. శ్రీసాయిబాబా దేవాలయముల ప్రాంగణములు
3. దత్త క్షేత్రములు (పిఠాపురం, వర్సోబావాడీ, గాణగాపూర్, కరంజా)
4. దత్తాత్రేయ అవతార పరంపర క్షేత్రములు
(మాణిక్యనగర్, అక్కల్‌కోట, షేగాం, నాగపూర్, సాకోరి)
5. దత్తాత్రేయ దేవాలయముల ప్రాంగణములు
6. మీ పూజా మందిరము వద్ద పారాయణ
7. ప్రయాణములలో కూడ చదవవచ్చును.
8. పుణ్యక్షేత్రములలో పారాయణ.
9. మీకు అనువైన ప్రదేశములలో పారాయణ
10. ఔదుంబర వృక్షము వద్ద (మేడిచెట్టు) పారాయణ
11. రావిచెట్టు వద్ద పారాయణ
12. పుణ్య నదీతీరముల వద్ద పారాయణ
13. సజీవ అవధూతల, యోగుల, సిద్ధుల సన్నిధానమున పారాయణ
14. అవధూతల, గురువుల,యోగులసమాధి మందిరములవద్ద పారాయణ
15. గురుస్థానముల వద్ద, గురుపీఠముల వద్ద పారాయణ
16. ముఖ్యముగా శైవ, వైష్ణవ, శక్తి క్షేత్రముల వద్ద పారాయణ

దాసగణు కృత శ్రీ సాయి చరిత్ర

1వ అధ్యాయం

శ్రీ మహాగణాధిపతయే నమః పాండురంగా! నిన్నే శరణు వేడుతాను. పరిపూర్ణుడవు. వేదాలు నిన్ను స్తుతించలేక నేతి-నేతి (ఇదికాదు-ఇదికాదు) అని తుదకు మౌనం పొందారు. కరుణా వరుణాలయా! హనుమంతుని ముందు కుప్పిగంతలులాగ, సముద్రుని దగ్గర మురికి కాల్వలాగ, సూర్యభగవానుని దగ్గర మిణుగురు పురుగులాగ నేను తమ పాదరేణువుగా పద్యాలు, గీతాలు పాడుచున్నాను. మహేంద్రుని సుందర వనములో పారిజాతము వలే నీవు భక్తులు కోరిన కోర్కెలన్నీ తీర్చుచున్నావు. 64విద్యలలో ఆరితేరినవాడవు. అనంతుడవు. నీ మహా మహిమ ప్రజా హృదయాల్లో పాడుకోగా విని, మీపాదాల దరికిచేరాను. అష్టసిద్ధులూ నీ అధీనములో ఉన్నాయి. శ్రీ సాయినాథా! రా! నాకురక్షణ కల్పించు ఆర్తుడనగు నన్నాదుకో!

పవిత్ర చరిత్రగల మహారాష్ట్రములో జాంబవాది గ్రామాన మంచి కేశవరావు అను గృహస్తుడుండేవాడు. పంచార్షేయ ప్రవరాన్వితుడాతడు. అశ్వలాయన సూత్రుడు, శ్రీ వత్సగోత్రోద్భవుడు, హరిప్రియుడు, నిష్ఠా గరిష్ఠ వశిష్ఠ విశిష్టుడాతడు తన శరీరంపై శ్రీ మహావిష్ణు శంఖ-చక్రాది ముద్రలుదాల్చి అపర విష్ణువులాగుండేవాడు. అన్నీ ఉన్నా అతనికి సంతానం లేని చింత అలముకొని అలివేలు మంగాపతిని అహర్నిశలూ హృదయంలో వేడుకొనువాడు.

అతనికొకనాటి రాత్రి శ్రీహరి శంఖ చక్రగదా పద్మ హస్తాలతో, అభయ హస్తంతో సాక్షాత్కరించాడు. కేశవరావు శ్రీహరిని చూచి పరమానంద భరితుడయ్యాడు. కుమారా! నీవు విచారించకు. పరమపావనమైన కాశీక్షేత్రవాసి, జ్ఞాననిధిగా పేరొందే రామానందుడు నీ గర్భమున జన్మిస్తాడు. అతడు లోకోద్ధారకుడౌతాడు. అని వరమిచ్చి శ్రీహరి అంతర్థితుడయ్యాడు. మేల్కొన్న అతడు హరిని చూడాలని ఆత్రతతో వెదకి ప్రభూ! దయామయా! నాకు పుత్రుడుగా పుడతాడా? ఆహా! కరుణావరుణాలయా? ఏమి నాభాగ్యం? అయ్యో! సంసారాన్ని త్యజించిన సన్యాసి నాకు పుత్రుడా? మీవరం నాకు వద్దు, అనగా ఓయి అమాయకుడా! అతడు తప్పక గృహస్తుడౌతాడు. నీ మనస్సు నానందింపచేస్తాడు. అంతేకాదు పైథాన్‌లోనున్న ఏక నాథుని రీతిగా నీ పుత్రుడు మహదైశ్వర్య వంతుడౌతాడు, అని అతనికి ఒకటెంకాయనిచ్చి, అంతర్థితుడైనాడు.

ప్రాతఃకాలమున లేచి కేశవరావు భార్యను జూచి ప్రియురాలా! నాకు స్వప్న దర్శనమిచ్చిన మన ఇలువేల్పు ఇదిగో యీ టెంకాయ ప్రసాదంగా ఇచ్చాడు. నీ గర్భమున మహేంద్రుని వంటి మహదైశ్వర్యం కల కుమారుడు పుడతాడని చెప్పి, ఆ కొబ్బరికాయను యిరువురూ ఆరగించారు.

అంతకొంతకాలానికి కేశవరావు సతి గర్భిణి అయింది. ఆమె గర్భంలో రామానందయతి ఉన్నాడు. ఆమె ఏడవ నెలలో "ప్రాణేశ్వరా! మనము దానధర్మాలు గావించాలి. అనగా కేశవరావామెతో ఆనందించాడు, నవమాసాలు దాటి పదియవ మాసాన శ్రీరామానందుడు జాంబవానిలో ఉద్భవించెను. ఆ బిడ్డకు గోపాలుడని పేరుంచారు. అతడు పెరిగి పెద్దవాడై ఒక కన్యను వివాహం చేసుకున్నాడు. అతనిని జూచిన అతని మాతృమూర్తి పితృదేవుడూ పరమానందభరితులైనారు.

గోపాలుడు అతిథి అభ్యాగతులను ఆనంద హృదయంతో ఆదరించేవారు. ఒకనాడు అలా దేశ సంచారంచేస్తూ గోపాలుడు ఒక కుగ్రామానికి చేరుకోగా "స్వామీ! తమరు మహరాజులాగున్నారు. మీరు ఉండడానికి ఇచ్చట తగిన వసతి లేదని గ్రామస్థులన్నారు. ప్రభూ! తమ పవిత్ర పాదాలు, యీ కుగ్రామ స్థలానపడి యీ గ్రామమే ధన్యమయ్యింది. యింక మాకు మీరే మహరాజులు. అని వారనగా గోపాలరావు హృదయం ద్రవించింది. ఆగ్రామములో ఉండాలని ముందుగా బ్రాహ్మణ, శూద్ర, వైశ్య, కమ్మరి, కుమ్మరి,విశ్వబ్రాహ్మణ మొదలైన అష్టాదశ వార్ణలవారికి ఇనాములిచ్చి వారచ్చట హాయిగా నివాసంగావించడానికి గోపాలరావు ఏర్పాటు చేసాడు. ఆ గ్రామ నామం సేలవాడి, దానిని సేలూ లేక శైలూగా మార్చి తన స్వతంత్రమున జింటూరు పరగణాకు దేశముఖ్ జాగీర్ చేశాడు. అతడు విలాస వేశ్యాలంపటంతో, వివిధ వ్యసనలోలురై, ప్రజలను దోచుకు తిని అప్పలపాలై ఉండేవారు.

శ్రీ గోపాలరావు మాత్రం అలాకాక ప్రజారంజకంగా జాగీరును పాలిస్తూ, వినయ-వివేకాలతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడు.అలా ఉండగా ఒకరోజు గోపాలరావు తన కోట పైభాగాన హాయిగా సంచరించే సమయాన ఒక శూద్ర సుందరిని చూచాడు. మోహం పొందాడు. మరల పర స్త్రీ అని మనసుకు చెప్పాడు. తన నేత్రాలు రెండూ యిటువంటి క్రూరకృత్యానికి కారణమని తన ఇలువేల్పు శ్రీ వేంకటేశ్వరస్వామి దరిజేరి ప్రార్థించి, సూదితో తన నేత్రాలు రెండూపొడుచుకున్నాడు. యీ వార్త దావానలంలాగ గ్రామమంతటికీ వ్యాప్తించింది. గ్రామవాసులు గోపాలరావు చేసికొన్న ఘోరకృత్యాన్ని చూసి ఏడ్చారు. అతనిభార్య, కుమారుడు, వచ్చి ఎంతో విలపించారు. అప్పడు అందరితో యీపాడు నేత్రలే ప్రకృతిలో ప్రతి వాడూ పాపిష్టి పనులు

గావించడానికి మూలం అందువలననే నానేత్రాలకు యీ విధమైన శిక్ష విధించుకొన్నాను. అనగా, కొందరు గోపాలరావు వాక్కులకు బాధపడ్డారు. కొందరు ఇతనికి మతిభ్రమించిందని హేళనగావించారు.

ఇలా ఉండగా అతని పూజా సమయమున భగవానుని స్తోత్రము గావించ డానికి తగిన చూపువచ్చింది. అలా అనేక గ్రంధాలను గోపాలరావు వ్యాఖ్యా నించి, తాత్పర్యాలను అవగాహన చేసుకున్నాడు. అతని కీర్తి నలది శలకూవ్యాపించి, మహాపురుషుడని అతనిని ప్రజలు జేజేలతో సన్మానించారు.

అలా ఉండగా ఒక అంధ స్త్రీ అతని వద్దకు వచ్చి విలపించి "భగవాన్ సమర్థా! నేను అంధురాలను, కనీసం నాకు ఒక నేత్రం దృష్టినైనా ఇచ్చి ఆదుకో!" అని ప్రార్ధన చేసింది.దానికి గోపాలరావు ఎంతో బాధపడి అక్కడే మిరపకాయలు దంపుతున్న కారం తెచ్చి ఆ అంధురాలు నేత్రలో వేయగా ఆమెకు మామూలు చూపేకాక దివ్యదృష్టి కూడా వచ్చింది. ఇది మరీ వింతగా గోపాలరావు మహాపురుషుడని అందరి నోళ్ళా నానాడతడు. అసాధ్యరోగాలైనా గోపాలరావు హస్త స్పర్శతో, రోగాలంతరించి, ఆరోగ్యంచేకూరేది. అప్పటి నుండి గోపాలరావు మహారాజ్ అయ్యాడు. బంధుమిత్ర కవి- పండితులతో విశ్వేశ్వర స్వామివారి దర్శనానికి ఆ మహారాజ్ కాశీ ప్రయాణం అయ్యాడు. మార్గ మధ్యంలో ఒకచోట బస చేయడం గోపాలరావు మంగరాజ్ బస చేసిన భవనం దయ్యాలతో నిండి ఉండేది. అది అర్థరాత్రి సమయం. అందరూ గాఢ నిద్రా ముద్రితులయ్యారు. ప్రకృతి అంతా అంధకారబంధురంగా ఉంది. ఆ సమయాన గోపాలరావు

ముందు భయంకరాకారంతో ఒక భూతం భయంకరంగా నిలబడింది. ఘోరమైన శబ్దాలు చేసింది. మహరాజ్ ఒక కొయ్య కుర్చీలో భగవధ్యానంలో ఉన్నాడు. భూతం "ఓరీ! నీవు నా నిలయానికెందుకు వచ్చావు?" అనగా! "ఇది నీ నిలయమా! యీ భవనం ఇటుకలూ, సున్నం, ఇతరత్రా నీవు తెచ్చి కట్టావా?" అన్నాడు గోపాల రావు. అప్పుడు భూతం భయంకర అట్టహాసం చేస్తూ కొరవితో బెదరింప సాగింది. అతడు తన సాలగ్రామ తీర్థాన్ని దానిపై జల్లగా, ఆ భూతం పూర్వ రూపాన్ని దాల్చి "మహాత్మా! నేను పూర్వం ఒక వైశ్యవడ్డీ వ్యాపారంతో దయా దాక్షిణ్యాలు లేక అందరి రక్తం పీడించే ధనపిశాచిని. వివాహం చేసుకొని భార్య గర్భం ధరించి పిల్లలు పుడితే ధనం ఖర్చువుతుందని ఆమెను ఇంటినుండి వెడలగొట్టెను. తండ్రి తద్దినం కూడా పెట్టని పరమ నిర్భాగ్యుడను. అలా ఎంతో లెక్కలేనన్ని ఘోరకృత్యా లాచరించి కూడబెట్టిన ధనంతో చచ్చాను. తుదకీ రూపం వచ్చింది. మహాత్మా తమరే నాకు రక్షణ కల్పించండి, అని మహరాజ్ కాళ్లమీద భూతం పడింది.

ఆ భూతం తాను సంపాదించిన ధనమంతా అతనికిచ్చింది. సద్వినియోగం చెయ్యమనగా, గోపాలరావు కూడా ఆ ధానాన్ని బండ్లపై నుంచి కాశీకి సిద్ధమైనాడు. గ్రామస్తులకీ విషయం, తెలిసి గోపాలరావు కాళ్లపై పడి అతనిని మంగళ వాద్యలతో కాశీకి సాగనంపారు.

అలా గోపాలరావు కాశీ - గయా మొదలైన పుణ్యక్షేత్రాలు దర్శించి, సరయూ నదీతీరాన గల అయోధ్యకు చేరాడు. అలా కురుక్షేత్రం మొదలైనవి సేవించి అలహాబాదులో గల "సుహాగ్ షా దర్గా"ను దర్శించినాడు.

గోపాలరావు ఆ దర్గాను చేరగానే విచిత్రంగా అది మాట్లాడసాగింది. సలాం ఆలేకుం, మహాత్మా! నీ పూర్వ జన్మ శ్రీరామానంద మహర్షివి. నైజాం రాష్ట్రంలో మీరు దేశముఖ్ రూపంలో నున్నా నాకు గుర్తుంది. మానవత్ గ్రామంలలో మీ శిష్యుడు కబీరు ఒక ఫకీరింట జన్మించాడు. ఆ గ్రామం మీ వలన పునీతమైంది. అను మాటలు మృదు మధురంగా వినిపించాయి. అలా గోపాలరావు ఆనందంతో అనేక తీర్థయాత్రలు గావించి, హాయిగా అందరితో తన గ్రామం చేరాడు. తన గృహానికి గోపాలరావు వెళ్లే సరికి అతని కుమారుడు చనిపోయి వున్నాడు. అతని భార్య, తల్లీ ఎంతగానో లక్ష్మణరావును గూర్చి ఘోరంగా విలపిస్తున్నారు. గోపాలరావు అణుమాత్రమైన చలించకుండా కోడలిని ఓదారుస్తూ! "అమ్మా! పుట్టిన వారు గిట్టకుండా ఉంటారా? ఆత్మజ్ఞానం కలవారు చావుపుట్టుకలు రెండింటినీ ఒక్కలాగే చూస్తారు. అందువలన నీ రోదనమాని ఇదిగో నీకుమారుడు ఖండేరావును చూచి ఇతనిని అభివృద్ధి చేసి నీవు హాయిగా ఇతనితో నీభర్త రూపాన్ని చూసుకో" అనని ఓదార్చాడు.

గోపాలరావు కీర్తిచంద్రికలు నాలుగు దిక్కులనూ వెన్నెలలుగా విరబూసాయి. ఆ మహాపురుషుని దర్శనానికి దూర ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా రాసాగారు. ఒక రోజు మానవత్ గ్రామమునుండి గోపాలరావు దర్శనానికి ఒక ఫకీరు భార్య జీర్ణ వస్త్రాలతో అయిదు సంవత్సరాలున్న తన కుమారుని ఎత్తుకుని వచ్చింది. మహరాజ్ దర్బారులో ఉండగా రాజభటులు ఆమెను లోనికి అనుమతించ లేదు. యింక ఫకీరు భార్య చేసేది లేక ద్వారం దగ్గర గోపాలరావుకు సాష్టాంగ నమస్కారాలందించి "పుణ్య పురుషా! ఏ దిక్కూలేని నేను ఎంతో ప్రయాసతో తమ దర్శనార్థం వచ్చాను. కానీ, ఇచ్చట తమ దర్శనం కాలేదు. నాభర్తపోయి అయిదు

వారాలయింది. ఆయన తమ దర్శనం చేసికొమ్మన్నారు. అందుకే వచ్చాను. ఆమాట విన్న గోపాలరావు, ఆమె దగ్గరకు పరుగునవచ్చి, దర్బారుకు తీసుకువచ్చి "అమ్మా! నేను మీ రాకకే ఎదురు చూస్తున్నాను. ఆమె రెండు హస్తాలు పట్టుకొని ఓదార్చేడు. నీవు నీ బిడ్డతో హాయిగా నాదగ్గరనే ఉండండి అని అభయమామెకిచ్చాడు. బాలుడు చిన్నమాటలతో "స్వామీ! మా అమ్మ నా భారాన్ని మోయలేదు. మీరే మోయాలి" అన్నాడు. మహారాజ్ ఆ తల్లీ పిల్లలకు ప్రత్యేకంగా ఒకగది ఏర్పాటు చేసి అందులో ఉంచి ఆ బిడ్డని అల్లారుముద్దుగా పెంచుచుండగా, ఇంటిలోని వారికి బిడ్డపై ఈర్ష్య కలిగింది. కొన్నాళ్లకు ఒంటరిగా బిడ్డను విడిచి ఫకీరు భార్య చనిపోయింది. గోపాల రావు ఒకరోజు బాలుని తీసుకొని అచ్చటగల ఒక మహారణ్యానికి వెళ్లి నాలుగు రోజులు అచ్చటే ఉండిపోయాడు. అప్పుడాతని, బంధువులూ, మిత్రు లందరూ కలిసి ఆ ఫకీరు భార్యకు మాయలు, మంత్రాలు, తంత్రాలు అన్నీ బాగా తెలుసనన్నారు. అందువలన ఆమె మన మహారాజ్ మనపై విరక్తి చెందాలని మత్తుమందు చల్లిందని గాలి పుకార్లు, అభండాలు వేశారు. ఈయనకు ఆయౌవన బాలుడెక్కడ దాపురించాడని అందులో కొందరన్నారు. మనమందరం కలిసి ఆ బిడ్డని చంపితేనే మనకు మహారాజు దక్కుతాడు. ఆపని తొందరగా కానిద్దాం. అని మరికొందరన్నారు.

అందరూ బయల్దేరి ఆ రాత్రి మహారాజు-బాలుడూ గాఢ నిద్రలోనున్న సమయానికి వెళ్లి, చూడగా బాలుడావలా, యీయన యీవల ఉండగా, బాలుని చంపటానికి ఒక ఇటుక వేయగా, అది మహరాజ్ తలకు తగిలి రక్తము విపరీతంగా కారగా రక్తం తుడిచి కట్టుకట్టారు. ఇటుక

విసరిన పాపాత్ముడు వెంటనే చనిపోయాడు. పుణ్యాత్ములకు అపకారం చేస్తే ఊరకపోతుందా? ఆ గందరగోళానికి లేచిన బాలుడు "మహరాజ్ నా వలన మీకీ దెబ్బ తగిలింది. ఒకప్పుడు సమర్థ రామదాస స్వామివారి శిష్యులు, ఒక శిష్యునిపై పగబట్టగా ఆ శిష్యుని పంపేశాడు. అందువలన మీరు కూడా నన్నెక్కడికైన పంపివేయండి అన్నాడు.

దానికా మహారాజ్ ఎంతో బాధపడి "ఇదిగో! నాకున్నదంతా నీకిచ్చేసి నేనెక్కడికో పోతాను. అప్పడుగాని ఆ దుర్మార్గులకు బుద్ధిరాదు. అదిగో! లంబాడీ తండాలో కపిల గోవు పాలు నా కొరకని పితికి తీసుకురా! ఆ పాలు వలన నాకీ గాయంమాని ఆరోగ్యం వస్తుందని చెప్పి ఆ బాలుని పంపగా, అతడు వెళ్లి ఆవు యజమాని నడుగగ "అయ్యో! యీ గోవు గొడ్డుబోతు. అందుకే దీనిని ఎద్దుగా వాడుతున్నానని చెప్పగా, బాలుడు ఆ గోవును మహరాజ్ దగ్గరకు తీసికొనిరాగా "శ్రీమహరాజ్" ఆ ఆవు పొదుగును పిండగా మూడుసార్లు పాలు లభించాయి. మహాత్ముల హస్త స్పర్శతో సర్వమూ లభించును గదా! ఆ మధురమైన పాలు ఆ ఫకీరునికిచ్చి త్రాగించి, "బాలకా! నీవు ఇక్కడ ఉండవద్దు. గౌతమీ నదీ పడమర తీరమును పట్టుకొని, పడమర భాగానికి నీ ప్రయాణము సాగించు తన తలకు కట్టిన గుడ్డనిచ్చి యీ గుడ్డే నీకు సకలసంపదలూ ప్రసాదిస్తుంది అనిచెప్పి, యీ మూడు సేర్లపాలు, కర్మ-భక్తి-జ్ఞానాలు. అందువలన ఈ మూడు సేర్లపాలూ త్రాగుము. "నీవు మహాజ్ఞానివౌదువుగాక!" అని మహారాజ్ ఆబాలుని దీవించి బాలకా! పూర్వజన్మలో నీవు కబీరువు, నేనూ అప్పడు రామానందుడను. నీ గురువును నీ కొరకే నేనీజన్మకు వచ్చాను వెళ్లని పంపాడు. ఇంతలో అచ్చట వారందరూ మహరాజ్ పాదాలపై బడి "మేమంతా

దుర్మార్గులము. మీ తలను ఇటుకతో కొట్టి వీడు చనిపోయాడు. వీడిని తమరే బ్రతికించాలని అందరూ వేడుకున్నారు. ఇదిగోవినండి. నా దగ్గరశక్తుల్లేవు. యీ బాలుడే బ్రతికింపచేస్తాడు. ఆ బాలునే బ్రతిమాలుకోండి, అనగా! వారందరూ ఆ బాలుని బ్రతిమాలగా, అతడు గురువుగారి పాదాల ధూళి తీసి చనిపోయిన వాడు మీద వేయగా వెంటనే లేచాడు. అచ్చట వారందరూ మహదానందభరితులై, గురుశిష్యుల నిరువురునూ, మంగళ వాద్యములతో ఊరేగించారు. ఆ మరురోజు మార్గశుద్ధ ఏకాదశి. వారిని పిలిచి గురువు "ఇదిగో! రేపు నేను వైకుంఠానికి వెళతాను. నన్ను అగ్ని సంస్కారం గావించిన దగ్గర ఒక రావిచెట్టు పుడుతుంది. దానిక్రింద 5 అడుగులు నేలత్రవ్విన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి విగ్రహము వస్తుంది. అచ్చటనే మీరు శ్రీ స్వామివారికి ఆలయం కట్టి అందు విగ్రహాన్ని ప్రతిష్టించండి. అదే దేవాలయం నా సమాధికూడా చేరుతుంది. మరునాడు భగవద్గీత పారాయణ గావించి, అందరనూ నారాయణ శబ్దోచ్ఛారణ గానీయమని జై వెంకటేశ్వరా! జై వైకుంఠవాసా" అని తన తల గుడ్డ యౌవన బాలునిపై విసరి ఆ గురువు భౌతిక శరీరాన్ని త్యజించాడు. తరువాత మహారాజ్ చెప్పినట్లు వారు గావించారు. ఆ బాలుడే షిరిడీ సాయిబాబా అని వేరే సావంగా చెప్పనక్కరలేదు. తిరుపతి వెళ్లలేని వారంతా శ్రీ సేలూలోగల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించి, సమస్త శుభాలూ పొందుతారు.

26 అధ్యాయము - భక్త సారామృతం సమాప్తం

2వ అధ్యాయం

శ్రీ గణేశాయనమః హే ప్రభూ పార్వతీ రమణా! ఎందు జన్మించినా, పరమ భక్తుడు పరమేశ్వరుడే. సర్వజీవుల హృదయాల్లో వెలుగులు నింపిన జ్యోతి ఒకేరకంగా ఉంటుంది. పూర్వం కబీరు - కమాలూ తండ్రీ కొడుకులు పరమేశ్వరుడు వారిపై విచక్షణ చూపలేదు. వారు మహాభక్తులే కదా!

కోపర్‌గావ్ గ్రామమునకు సుమారు నాలుగు క్రోసులు దూరాన "షిరిడీ" అను చిన్న గ్రామముంది. చిన్న గ్రామమైన ఆ గ్రామాన్నే ఎంచుకొని శ్రీ సాయినాధుడు అచ్చటికి వచ్చారు. అయినను "బాబా" సాయీ! అని పిలుస్తారు. కాని వారి జన్మము, తల్లిదండ్రులెవరో ఎవరికీ తెలిదు. బాబా వివరాలు భక్తులడిగితే, మేఘం, ఉరుములతో వర్షించింది. అలాగే నేనూ భూమిపై పడ్డాను. ఊరూపేరూ రెండూలేనివాడని, నా కర్మబంధం నాకీ రూపం సమకూర్చింది. బ్రహ్మ నాతండ్రి, మాయ నాతల్లి అనేవారు. షిరిడీలో వారు లోకాతీతమైన లీలలు ఎన్నో ప్రదర్శించారు. అవన్నీ వ్రాయగల శక్తి నాకేదీ?

బాగా కుగ్రామం షిరిడీ. దుకాణాలైతే చాలా చిన్నవి. బాబా వాళ్లను నూనె అడిగితెచ్చి దాంతో జ్యోతులు వెలిగించేవారు. రోజూ అలాగే చేస్తుండగా, ఆ దుకాణ దారులంతా అతి సామాన్యులగుట ఏమీ అనలేక తమలోనే సణుగుకొనేవారు. అందరూ కలిసి బాబావస్తే నూనె

లేదని చెప్పదామని, అలాగే అందరూ బాబాకు నూనెలేదని చెప్పేరు. ఆమాట విన్న బాబా ఎంతో ఆశ్చర్యంతో ఇంత చిన్న విషయానికి అంత అసత్యం పలుకుతారా? అని వెళ్ళిపోయారు.

అబద్ధం అన్నిటికన్నా ఘోరపాపాన్ని సంప్రాప్తింపచేస్తుంది. అసత్యవంతుడు ఎప్పడూ భగవానుని దరిచేరలేడు. సత్యవంతుని దగ్గర పరమేశ్వరుడు బందీయై నిలుస్తాడు. సత్యమే మోక్షం, సత్యంలోనే సర్వమూ ఉంది. సత్యాన్ని ఎవ్వరూ వీడరాదు.

బాబా మశీదు చుట్టూ ప్రమిదలూ, వాటిలో వత్తులూ వేశారు. ఆ వింతను చూడడానికి గ్రామ ప్రజలందరూ గుమిగూడారు. అందులో కొందరు "నూనె లేకుండా దీపాలు వెలుగుతాయా? ఈయనకు నిజంగా పిచ్చి వచ్చింది అని అనుకొని ఏమైనా ఆ వింతను చూడాలని అందరూకళ్ళప్పగించి చూడసాగారు. బాబాగారి డబ్బాలో ఒకే ప్రమిద వెలిగించడానికి సరిపడేటంత నూనె ఉంది. ఆ నూనెలో సగం వరకూ నీరుపోశారు. పరమాత్మను ధ్యానించారు. ఆ నీరు కలిసిన నూనె తన నోటిలో కొంచెం పోసుకొని పుక్కిలించి డబ్బాలో వేశారు. అప్పడు డబ్బాల్లో ఉన్నదంతా అన్ని ప్రమిదల్లో వేసి వెలిగించారు. ఇంక ఆ ప్రమిదలలో నున్న వత్తులన్నీ ప్రజ్వలమానంగా వెలుగుచున్నాయి. ఆ వింతకు డేగ్లే అనువాడు శ్రీసాయి కాళ్ళపై పడ్డాడు. అప్పడు షిరిడీ వాసులంతా బాబా సామాన్య మానవుడు కాడని అందరూ వారిని అనేక విధాల కొనియాడి "అయ్యా! తమ మహిమ మేము తెలిసికొనలేక పోయాం. మమ్మందరనూ క్షమించండి, మేము మీ బిడ్డలం అని ఎంతో పశ్చాత్తాపు లయ్యారు. ఎప్పడు అప్పడా అబద్ధం చెప్పవద్దు. సత్యమే దైవం, సత్యమే సర్వదేవతలు, సత్యం వలననే యీ జగమంతా సమసిపోకుండా నిల్చి ఉంది" ఇలా సాయీ అమృత వాక్కులు వినివారందరూ వారి పాదాలపై బడి ప్రార్థించారు.

బాబా అవతార పురుషుడు. వారి మహా మహిమ వర్ణనాతీతం. వారి వింత చర్యలు కనులారా తిలకించి, పులకించిపోయి డేగ్లే ఇలా అన్నాడు. బాబా పడక ఎంతో చిత్రమైనది. ఒక కొయ్యబల్ల నాలుగు మూరలు గల దానికి చిరిగిపోయిన గుడ్డ పీలికలలో దానిని కట్టి వ్రేలాడగట్టారు. ఆబల్లకు నాలుగు దిక్కులా జ్యోతులు వెలిగించారు. తన యోగశక్తితోనే దానిపై కేగి అచ్చట శయనించేవారు. ఇది ఎవరు విన్నా నమ్మరు. కొందరూ రాత్రివేళ యీ వింత చూడ్డానికి వచ్చేవారు. అలాజనులంతా కోలాహలం రావడం వలన ప్రశాంతికి భంగమని బాబాయే దానిని లాగిపారవేశారు.

ఇలా శ్రీసాయీ మహా మహిమ దేశం నలు చెరగులా వ్యాపించింది. ఇక ప్రజలు వారి దర్శనానికి వచ్చి అనేక విధాల మ్రొక్కులు చెల్లించుకునేవారు. సువర్ణాన్ని కట్టిన గుడ్డకు విలువ వచ్చినట్లుగా బాబావలన సామాన్య గ్రామమైన షిరిడీకి విశేషమైనప్రఖ్యాతి లభించింది. ఇలా ఉండగా నారాయణ అనువాడు కలెక్టరు ఆఫీసులో తహసీల్దారుగారు. ఇతనిని నానాసాహెబ్ అనేవారు కూడా. రామ్‌దాస్ హరిదాస్, బాపూనగర్ కర్, కాన్‌గావ్‌కర్ యీ నలుగురూ శ్రీ సాయీ దర్శనానికి షిరిడీవచ్చారు. అనుకొనకుండా ఆ మరునాడు హనుమజ్జయంతి వారిలో రామదాసబువాకు సరిగ్గా ఆ దినాన హరికథ అహ్మద్, నగర్‌లో చెప్పవలసి ఉంది. బాబా దర్శనాంతరం బయల్దేరనున్నాడు. అప్పడు బాబా చందోర్కరుతో "మీరు మొట్టమొదటిగా భోజనం చేసిన తరువాతనే వెళ్ళండి"అన్నారు. ఆ మాట విన్న నానాకు ఏమీ తోచలేదు. కాన్‌గావ్‌కరుతో కలిసి భోజన ఏర్పాట్లు చేయసాగాడు. రామదాసు తొందరగా వెళ్ళాలని చిందులేస్తున్నాడు. బాపూ అతనితో "కొంచెం శాంతించు. హాయిగా భోజనం చేసే వెళ్ళవచ్చు"

అనగా! రామదాసు "చాల్లేవయ్యా! యీ పిచ్చి వానిమాటలో పడ్డాం, చంరోర్కర్‌కేం బాధలేదు. ఇప్పుడు వెళ్ళకపోతే రేపు భిక్షమెత్తు కోవాలి! ఇక్కడేం వస్తుంది? రైలు టైమయింది పద" అని రుసరుసలతో బాపూనూ తొందరచేశాడు. సాయీ చందోర్కర్‌ను చూసి "ఆహా! మానవుల మనుగడ ఎంత ఆదర్శంగా ఉంది? తన కూడా వచ్చినవాళ్ళను వదిలేసి వెళ్ళడం చాలా బాగుంది" అన్నారు.

తుష్టిగా బాబా భోజనాలు అయిన తరువాత సాయీ మీరింక వెళ్ళండి, నా మాటపై మీరు కొంచెం అభిమానం చూపండి. రైలు రావడానికి యింకా వేళకాలేదు. "అనగా చందోర్కర్, అతని మిత్రుడూ ఇరువురూ శ్రీ సాయీ పాదాలకు నమస్కరించి వెళ్ళారు. ముందువెళ్ళిన బాపూ, రామదాసు లిద్దరూ స్టేషనులో ఏమీ తినడానికి లేక కడుపులు మాడ్చుకుంటూ అక్కడున్నారు. చందోర్కర్‌ను చూసి వారు ముఖాలు మాడ్చుకున్నారు. నగర్ కర్ చందోర్కరుతో యింకా మా బండి రావడానికి మూడు గంటలు టైముంది. దివ్య పురుషుల వాక్కులు వినక వచ్చినందుకు మాకిప్పడు బుద్ధి వచ్చింది. శ్రీసాయికి నా సహస్ర వందనాలు.

అప్పాశిరికి గ్రామకరణం కులకర్ణి శ్రీ సాయిపై అపారమైన భక్తికలవాడు. అప్పాపై కోర్టులో దోషిగా వ్యాజ్యం వేశారు. యిక ప్రజలందరూ అప్పా నీతిలేనివాడనీ జగడాలకోరనీ అన్నారు. శ్రీసాయి కూడా నేను అవినీతిపరుడని భావించారో అని అప్పా ఎంతో భయపడ్డాడు. ఆ సమయంలో మశీదుకు వెళ్ళి అప్పా "గురుదేవా! నీవు దివ్య పురుషుడవు. నాకీ కష్టం ప్రాప్తించింది. నాపై వచ్చిన అపవాదో కాదో మీకు తెలియనిది కాదు." అని శ్రీసాయీ పాదాలపై బడి బోరుమని

ఏడ్వసాగేడు. నన్నీ ఆపద నుండి కాపాడ నీవే సమర్థుడవు. నీకన్న నాకెవరూ లేరు అని అప్పా దీనాతిదీనంగా ప్రార్థించాడు. దాంతో బాబా హృదయం కరిగింది. అప్పా! నీకేమీ భయంలేదు. నామాట యందు విశ్వాసముంచు, సేవాగ్రామం వెళ్ళు. అక్కడ ప్రవరానదీ తీరాన పరమేశ్వరుడు జగన్మోహినీ రూపంతో అందరనూ అనుగ్రహించు చున్నాడు. అతనికి వందనాలర్పించి నీవు అధికారి దగ్గరకు వెళ్ళు అనగా! అప్పా బాబా పాదపద్మాలకు సాగిలమ్రొక్కి వారి దివ్యాశీస్సులు తీసికొన్నాడు. ఆ ప్రకారం అప్పా కులకర్ణి, జగన్మోహినికి వందనాలర్పించి హృదయ పూర్వకంగా వేడుకొని బాబాను మనస్సులో నింపుకొని కోర్టుకు వెళ్ళాడు. అధికారి అప్పాను ప్రీతి పూర్వకంగా చూచి" నీవు ఏ తప్పు చేయలేదు. ఎవరి సొమ్ము ముట్టలేదు. వెళ్ళిపొమ్మన్నాడు. అప్పుడు అప్పా యీ మహాశక్తి బాబాను దర్శించుట వలననే నాపై మోపబడిన అభియోగాన్ని వారు కొట్టి వేశారు" అని బాబాను వేనోళ్ళ కీర్తించాడు. తరువాత బాబా దర్శనం కులకర్ణి చేసికొన్నాడు. పాదాలపై బడి మహాపురుషా! తమరే యింతగా నాపై కటాక్షించారనగా," అప్పా! ఎవరు చయించారో, ఎవరు చేశారో అంతా ఆ పరమ పురుషునిదని తెలిసికొమ్మని ఆశీర్వదించారు.

బాబా భక్తులను తమాషాగా ఆటపట్టించేవారు. కృష్ణ పిళ్ళే అర్థాంగి మంచి భక్తి భావంగలది. శ్రీ సాయీ చరిత్ర విని శ్రీసాయి దర్శనం చేసికోవాలని ఉవ్విళ్ళూరసాగింది. ఒకరోజు భక్తితో "ఏమండీ! షిర్డీ దైవ క్షేత్రమనీ, అచటి బాబా అవతార మూర్తి అని విన్నాను. అందువలన మనము ఆ దివ్య పురుషుని దర్శనం గావించుకొందామని" వేడింది. పిళ్ళై భార్యను చూచి "నీకేమైనా మతిచలించిందా? లేకుంటే కుగ్రామమైన షిరిడీ దివ్యక్షేత్రమేమి! అచటగల ఆ తురక సన్యాసి మహాత్ముడెలా ఔతాడు? నా మాటనమ్ము ఆ ఫకీరు మాటల్లో నువ్వుపడొద్దు. నాలుగిళ్ళ తిరిగి

నాలుగు రొట్టె ముక్కలు అడుక్కుతినేవాడు "అను భర్త ఘోర దర్భుర వాక్కులు విని చెవులు మూసికొని" అయ్యో! వినరాని మాటలు విన్నాను. ఆ దివ్య పురుషుని పాదారవిందాలు పట్టుకొనే భాగ్యం నాకీ జన్మకు లేదా? ప్రభుత్వం కార్యక్రమాల్లో పిళ్లై భార్యను తీసికొని షిరిడీ వచ్చాడు. మాయి బాబా పాదపద్మాలపై పడి ఎంతగానో భర్తగావించిన అవమానాన్ని క్షమింపమని సాయిని వేడుకొంది. తరువాత బలవంతాన భర్తను బాబా దగ్గరకు తీసికొని వచ్చింది. అప్పుడు బాబా! గంభీర వాక్కుతో "నావద్దకు ఎవరూ రాకూడదు. ఒక రాతి ముక్కను తీసికొని నువ్వు ఒకడుగు ముందుకొచ్చావా? యీ రాతితో నీ తల బ్రద్దలుకొడతాను. నేను అడుక్కుతినేవాడిని, నేను ఫకీరును, పిచ్చివాడిని, పో ! దూరంగా పో !" అని కోపంతో అరిచారు. ఆ మాటలు విన్న పిళ్లై నిలువునా నీరైపోయాడు. మనసులో ఇయన దివ్య పురుషుడు, మూడు కాలాలూ తెలిసిన అవతారమూర్తి. లేకున్న మా యింట్లో అనుకున్న మాటలు ఈయనకెలా తెలిశాయి ? "అనుకొని భయభక్తులతో అప్పాను తోడు తీసికొని శ్రీసాయి దర్శనం చేసికొన్నాడు పిళ్లై. అప్పాను జూచి బాబా" అప్పా ! మన గ్రామానికి గజదొంగ లొచ్చారు. వారు మామూలు దొంగల్లాంటివారు మాత్రం కాదు. ఇంటిలోగల అమూల్యమైన వస్తువులే పట్టుకుపోతారు. దొంగల్లాగే ఉండరువారు. మొదట నీ గృహానికే వస్తారు. అందువల్ల నీవు వేగంగా వెళ్లి నీ ఇల్లు జాగ్రత్త పరచుకో అన్నారు. శ్రీ సాయి మాటల్లో గల అర్థం అప్పాకు ఏమీ బోధపడలేదు. తొందరగా తన ఇంటికేగి అమూల్యమైన వస్తువులను రహస్యంగా దాచి తెల్లవార్లూ ఇంటి చూట్టు గస్తీ తిరుగుచున్న అప్పాకు వాంతులూ, విరోచనాలూ అయి కలరా సోకింది. కాళ్ళూ, చేతులూ చల్లబడ్డాయి. నాడి నీరసించి పోయింది. అది చూచిన అప్పా భార్య భయపడి ఊరివారితో కూడి మశీదులో గల బాబాకు చెప్పగా "అమ్మా!

యీ శరీరం శాశ్వతమా ? ఎప్పడో ఒకప్పడు రాలిపోవలసిందే కదా ! చినిగిన బట్టను పారేస్తాము. అలాంటిదే యీ శరీరం.

నీవు ఏడవకు. అప్పా పరమాత్ముని దారిలో నున్నాడు. అతని మార్గాన్ని బూడిదతో అడ్డుపడడం మంచిది కాదు. మంచిగతి అప్పాకు లభిస్తుంది". అని చెప్పి యింటికి ఆమెను పంపేశారు బాబా. అప్పా భార్య ఇంటికి చేరే సరిగి అప్పా ప్రాణ వాయువులను గోల్పోయారు. షిరిడీలో ఇలాగే ముగ్గురు కలరాతో చనిపోగా, గ్రామస్తులు భయంతో మశీదు చేరి బాబాను ప్రార్థించారు. ఆ మాటలు విన్న బాబా "మీరేమీ భయపడవద్దు. యీ కలరాకు ఏడుగురు తప్పక పోతారు. తరువాత యీ మహమ్మారి మాయమౌతుంది" అన్నారు. అలాగే జరిగింది. దివ్య పురుషుల వాక్కులు అమోఘాలు కదా ?

కొండాజీ అనే అతడు వడ్రంగం చేసి జీవించేవాడు. బాబాకు అతడు పరమ భక్తుడు. ఒకరోజు బాబా దర్శనానికి వచ్చిన కొండాజీని "నీవు కల్వాడికి తొందరగా వెళ్లి అచ్చట నీ గడ్డి మేటు కాలిపోతుంది అర్పుకో అన్నారు బాబా. కొండాజీ పరుగుపరుగున అచ్చటికి వెళ్ళగా అతని గడ్డిమేటు బాగా ఉండడం చూచి, వచ్చి అతడు "బాబా ! మీరు నన్ను వృధాగా శ్రమింపచేశా"రనగా, బాబా కొండా ! నేనెప్పడూ అబద్ధమాడను. ఇప్పడు వెళ్ళు" అనగా బాబా వాక్కులు అమోఘాలని కొండాజీకి తెలుసు కదా ! అతడు వెళ్లి చూడగా గడ్డిమేటు కాలిపోతుంది. అంతేకాదు. ఆ మంటలకు అచ్చట గల చెట్లన్నీ కాలిపో తూన్నాయి. అగ్నిహోత్రుడు తన వేయినోళ్ళతో అన్నిటినీ ఆరగించుటచే గ్రామము వారంతా అఘోర విపత్తు నుండి మమ్ము రక్షింపమని బాబా కాళ్లపై బడి ఏడుస్తున్నారు.

ప్పడు దీన రక్షకుడైన బాబా వెళ్ళి దాని చుట్టూ నీళ్ళు చల్లి "ఇంత కన్నా మరికాలదులే భయపడకండి" అని వారిని అభయమిచ్చాడు. దివ్య పురుషుడు పంచభూతాలనూ తమ వశం చేసుకొందురు కదా !

ఒకరోజు సాయం సమయములో తహసీల్దారైన నానా సాహెబ్ చందోర్కర్ మరికొంత మంది మిత్రులతో అహ్మద్‌నగర్ నుండి బాబా దర్శనానికి వచ్చారు. "నానా ! యీ జనులు ఉత్త స్వార్థపిశాచాలు. యీ గడ్డివాము కాలిపోతుండగా నా దగ్గరకొచ్చారు. అంతా దైవాధీనం గదా అని తెలిసికోరు. సుఖ దుఃఖాలు, లాభ, నష్టాలు, జనన మరణాలు మన చేతుల్లో ఉంటాయా? అంతా దైవాధీనమని తెలిసికోరు. యీ ప్రకృతిలో గల జీవరాశులన్నిటికీ ప్రభువు దైవమే కదా ? ఏది ఏమైనా మనం చేసేదేముంది ? ఏడవడమే కదా ! నష్టం వస్తే ఏడుస్తారు. లాభం వస్తే ఎగిరి గంతులేస్తారు. అన్నిటికీ మనము ప్రభువులమా? నువ్వు యీ శేట్‌కు చెప్ప, "శేటూ ! నీ గృహానికి వెళ్ళి హాయిగా గుండెపై చేయి వేసికొని నిద్రించవయ్యా! దీనిలో నష్టం వచ్చింది. ఇంకొక దానిలో లాభం వస్తుంది" అని వారిని పంపారు బాబా, అప్పడు నానా బాబాకు నమస్కరించి "ప్రభూ ! యీ ప్రపంచాన్ని శాశ్వతం కాదన్నారు. మరి యీ వ్యాపారాదులెందుకు? దీనిలో గల పరమార్థం చెప్పమనగా, మరొక దినం చెప్పతామన్నారు బాబా.

చందోర్కర్‌తో కూడా బాబా దర్శనానికి జిల్లా వ్యవసాయాధికారియైన గణేశ్ విష్ణుబేరే అనునాతడు శ్రీసాయి దగ్గర ఉండాలని వచ్చారుగాని బాబా తక్షణమే వారందరినీ వెళ్ళిపొమ్మన్నారు. ఆలశ్యం చేయవద్దని ఆజ్ఞాపించారు కూడా! వారిద్దరూ బాబా దివ్య వాక్కులపై గాఢమైన విశ్వాసంతో నుండీ టాంగాలో వెళ్ళి పోయారు. వారి తరువాత వచ్చి టాంగాల్లో వస్తున్న

వారి సర్వస్వం దోపిడీ దొంగలు దోచుకున్నట్లు తరువాత తెలిసింది. బేరే, చందోర్కర్‌లు బాబా తొందరగా వెళ్ళమనడంలో గల పరమార్థం బోధపడి "ప్రభూ! అందుకామమ్ము యింత తొందరగా పంపించా"రని బాబాను ఎంతగానో ప్రార్థించారు.

పూనా నివాసి, ధనవంతుడు, దాన, దయా, ధర్మ గుణమున్నవాడు, కర్మిష్టి, బ్రాహ్మణుడు హరిపంత్ అను అతడు తన భార్య చనిపోవుటచేత అగ్నిహోత్రుని ఎలా అర్చించేది ? అని మనస్సులో కలతపడుతున్నాడు. ఎంతో ధనముంది, సంతానం లేదు. యాభైయేళ్ళు దాటాయి. యీ సమయాన రెండవ వివాహం చేసికొనడానికి యిష్టం లేదు. కాని గ్రామస్తులంతా తప్పక వివాహం చేసికొమ్మని గట్టి పట్టుపట్టి ఎంతగానో బాధిస్తున్నారు. అప్పడతడు బాబాగారి ఆశీస్సులతో రెండవ వివాహం చేసికొని సంతానాన్ని పొందుతానని అందరికీ చెప్పేవాడు. అలాగని ఒకరోజు బాబా దర్శనం చేశాడు. "హరిబా ! నీవు అతి తర్వలో వివాహం చేసికొన్న నీవు పుత్రుడు పుడతాడు. భగవంతుడు నిన్ను కనికరిస్తాడని బాబా అన్నారు. జ్యోతిష్కులూ సంతానం కలుగుతుందని చెప్పగా అలాగే చేయగా అతనికి ఒక పుత్రుడు జన్మించాడు. బాబా అమృతమూర్తి. ఆయన చేయలేనిది యీ సృష్టియందేదీ లేదు. దయామయుడు ఆయన పాదాలను అర్చించిన వారికి ఏ విధమైన లోటూ రాదు.

ఎవరు యీ దివ్య శ్రీ సాయినాథుని, పరమ పురుషుని చరిత్ర పారాయణ గావిస్తారో ! త్రికరణ శుద్ధిగా ఆరాధిస్తారో అటువంటివారు పరమ పురుషుని కృపకు పాత్రులౌతారు.

31 అధ్యాయం - భక్త లీలామృతం సమాప్తం

3వ అధ్యాయం

హే సాయినాధా ! సర్వ దేవతా స్వరూపా ! నీకు నా మనస్సులు. నేను ఏమీ తెలియని మూఢుడను. మీరు దయామయులు. మీ కరుణామృత దృష్టి నాపై కురుపించండి. భగవానుడు భక్తి భావానికి తన పవిత్ర హస్తాలు సాచి ఉంటాడు. శ్రీ సాయి షిరిడీలో ఎన్నో చిత్ర విచిత్రాలు చేసేరు. ఐనా వాటిని అన్నింటిని వ్రాయడానికి యీ దాసగణునికి సాధ్యం కాదు కదా !

ఓ మహాప్రభూ ! కరుణా వరుణాలయా ! శ్రీ సాయినాధా ! నీ పాదాలకు సహస్ర వందన చందనలు. నా హృదయంలో నీవు నిరంతరం నివసించుము. ఒకరోజు నానాసాహెబ్ శ్రీసాయీ దర్శనానికి వచ్చాడు. అప్పుడతడు బాబా పాదాలపై పడి “బాబా ! శాస్త్రాలన్నీ సంసారంలో సారములేదని చెప్పతున్నాయి. యిక్కడ సుఖాలను అనుభవంలో అవి మాకు దుఃఖాలను కలిగిస్తున్నాయి. అందువలననే నే సంసారం చేయలే” నని ప్రార్థించాడు. బాబా ఆ మాటలు విని “నానా ! నీ ఊహాలు సరియైనవి మాత్రం కావు, నీ మాటల్లో కొంచమే నిజం ఉంది. నీవీ సంసారాన్ని విడిచి పెట్టాలని ఎంత గాఢంగా అనుకొంటున్నావో, అంతకాన్న మిన్నగా అది నిన్ను ప్రేమించి పట్టుకుంటాయి. యీ దేవహ బంధన నాకు తప్పిందా? మరి నీవేలా తప్పకోగలవు? చెవులు ధ్వనులు వింటాయి. నేత్రాలు చూస్తాయి. ముక్కు వాసన పసి కడుతుంది. ఇదంతా సంసార బంధనాల్లోవే ! అందువలన యీవన్నీ ధారా, పుత్రాదుల బంధనలతో యివన్నీ అనుభవించి త్రికాలాల్లో మానవుడు అనుభవింపవలసిందే ! తప్పించుకోలేరు, అన్నారు బాబా !

“బాబా ! నా పాపకర్మను మీరే తప్పించాలి, అని బ్రతిమాలుకున్నాడు.” నానా ! దానిపేరే ప్రారబ్ధం. అది ఎవరికీ అనగా అణువు నుండి బ్రహ్మ వరకూ ఎవరూ తప్పించుకోలేరు. కాబట్టే దానిని ప్రారబ్ధకర్మ అన్నారు. దాని అనుభవంపవలసిందే. మరొక మార్గం లేదు. సుఖమూ, దుఃఖమూ రెండూ భగవానుడివ్వగా ఆ రెండింటినీ సమానంగా చూడరేమి అదే అజ్ఞానం. కామ క్రోధాదులే ఆజ్ఞానానికి నాందీ ప్రస్తావన.

మానవునికి మూక్తియే నిజమైన సుఖాన్నిస్తుంది. చావు పుట్టుకలు రెండూ దుఃఖానికి మూలాలే. యింకా మరొక రకమైన సుఖదుఃఖాలున్నాయనుకొనుట భ్రాంతి. యింకా విను నానా ! వృక్షాలు ఫలాల భారంతో వంగి వుంటాయి. అంతా ఎంత సంపదకలిగున్నా వినయ, విజ్ఞాన, వివేకాలతో ఉండాలి. జ్ఞానులు దగ్గర శిరస్సు వంచి ఉండాలి. ధనవంతులు తమకు గల ధనాన్ని శక్తి వంచన లేకుండా దానధర్మ సత్కార్యాలకు వినియోగించాలి. పనికిమాలిన ఖర్చులు చేయరాదు. యీ జగము మిధ్య అయినా ప్రారబ్ధమే. యిక ధన సంపాదన అవసరమే. అలాగని ఘోర కృతాలతో ధన సంపాదన చేయరాదు. అనవసరంగా ధనాన్ని ఖర్చు చేయరాదు. అలా అని మరీ పిసినితనం పనికిరాదు. విషయవాసనలు పెంచుకోరాదు. శరీరం పంచభూతాత్మకం. శరీరంలో నుండి ప్రాణ వాయువు వాయువులో కలుస్తుంది. తేజం తేజంలో కలుస్తుంది. ఎలా వచ్చాయో అలాగే వెళ్ళిపోతాయి. అందువలన శరీరం పోయిందని విచారింపకూడదు. యిలా జ్ఞానోపదేశం గావించిన బాబా పాదాలను నానాముద్దుపెట్టుకున్నారు. అతని శరీరమంతా గగుర్పొడిచింది. ఆనంద భాష్పాలు కనుల వెంబడి రాల్చాడు. శ్రీ సాయీ సమర్థ గురుదేవా ! బోధనా తరంగాలలో ఓలలాడించావు. అని సాయికి సాష్టాంగ వందనాలర్పించాడు.

32 అధ్యాయం - భక్త లీలామృతం సమాప్తం

4వ అధ్యాయం

శ్రీ సాయినాధా నీవు మూడు కాలాలనూ తెలిసిన కాల స్వరూపుడవు. మాచే మాట్లాడించే వాడివి నీవే. నీగూర్చి నీవే వ్రాయించుకొమ్ము. లేక అవతార పురుషుడ వగు నిన్ను గూర్చి నేనేమి వ్రాయగలను ?

బాబాకు అతి సన్నిహిత భక్తుడు. ఆనందమయుడగు నానా కొన్ని దినాలు వెళ్లిన తరువాత శ్రీ సాయిబాబా దర్శనానికి వచ్చాడు. శ్రీ సాయికి వందనా లాచరించాడు. ప్రభూ ! తమరు యింతకముందు నాకు తగిన జ్ఞానాన్ని బోధించా లనుకున్నారు కదా ! దానిని యిప్పడు నాకు తెలుపండి, నాకు విజ్ఞానామృతాన్ని త్రాగే అవకాశం కల్పించండి, అని ఎంతగానో ప్రార్థించాడు. శ్రీసాయి దానికెంతో సంతోషించాడు. అయితే విను. సుఖ దుఃఖాలతో మిళితం చేయబడే సంసార బంధ నాశనమే ముక్తి. అది రావాలన్న మాటలతో కాక ఆచరణ రూపంగా నేను చెప్పినట్లు నీవు ఆచరించాలి. సహజంగా మనిషికి జరిగినవి అవన్నీ దేహ ప్రారబ్ధాలు. పని మూలంగా జరిగే ప్రారబ్ధం దేహంది కాదు. విషం త్రాగి మరణిస్తాడొకడు. అది దేహ ప్రారబ్ధం కాదు.

యిక కామ ప్రకోపితుడు తన భార్యా మూలంగానే ఆ కామాన్ని తీర్చుకోవాలి. పరస్త్రీ ఎంత అందంగా ఉన్నా వికారమందకూడదు. అన్నింటికన్నా బలీయమైనది కామమొక్కటే. ఎంతటివాడైనా కామ పిశాచానికి సామాన్యంగా లొంగిపోవలసిదే. వివేకంతో కామాన్ని జయించాలి. యీ కామం ఇంద్రియాల నుండే గదాపుడుతుంది. అందువలన ఇంద్రియాలు

తీయనైన పదార్థాలనే చవిచూస్తాయి. అందుచేత దైవతత్త్వం రుచిని ఇంద్రియాలను మెల్లగా నేర్చాలి. అలవాటు చేయాలి. మెరకకు నీటినెక్కించి నట్లు జాగ్రత్తగా ఇంద్రియాలకు భగవత్ ధ్యానం, జ్ఞానం నేర్పితే అప్పడు ఆ ఇంద్రియాలు ఆ పరతత్త్వాన్ని అనుభూతిని పొంది యింక తిరిగి రావు. యిదే మంచి పని.

యిక సత్పురుషలతో సాంగత్యం అత్యంతావసరం. పరిపూర్ణ మనస్సుతో వారితో కథా శ్రవణం గావించాలి. మాతృదేవిని గౌరవించాలి. తండ్రి దైవ స్వరూపునిగా మనస్సులో ముద్రించుకోవాలి. భార్యయందు ప్రేమానురాగా లుంచాలి. కాని ఏ పరిస్థితిలో ఆమెకు మాత్రం లోబడి చరించకూడదు.

యిక స్త్రీకి పతియే దైవం అంతకన్న స్త్రీకి సృష్టిలో మరిదైవం వేరేలేనేలేదు. స్త్రీకి సంసారంలో పురుషుని కన్నా ఎన్నో రెట్లు బాధ్యతులున్నాయి. సంసార నిర్వహణలో అసామాన్య ప్రతిభతో స్త్రీ సంచరించి, గృహగౌరవాధిఖ్య, కీర్తులను అసామాన్య దృష్టితో నిర్వహించి గృహలక్ష్మిగా మెలగాలి. అటు భర్త, యిటు సంతానం, సమాజంలో వేయి నేత్రాలతో స్త్రీ కనిపెట్టి సంసార సామ్రాజ్యాధికారిణియై ఉండాలి. ఒక మహా సామ్రాజ్యమును పాలంచవచ్చు. కాని సంసార నిర్వహణ దానికన్న ఎంతో కష్టమౌతుంది. కారణం ? బాధ్యతాయుతమైనది సంసారం. సామ్రాజ్యం శాసనం వరకే. తరువాత అది అగత్యం కాదు. యిలా బాబా నానాకు తెల్పగా, నానాకు కన్నులు చెమరాయి, "శ్రీ సాయినాధా ! ఎన్ని జన్మలలో గల మహా పుణ్య ఫలమున్ననే గాని యిటువంటి వేదవాక్కులు వినగలిగేయోగం చేకూరుతుంది? తమరు వేద పురుషులగుట తమరు

"వేదవాక్కులే శ్రవణం చేశాను" అన్నాడు. భక్తులందరూ శ్రీసాయి పాతాలకు వందనలర్పించారు. బాబా భక్తులకు భక్తి, జ్ఞాన వైరాగ్యాలను రొట్టెలు సాయి వలన లభించాయి. అందరూ కలిసి "మరల యిటువంటి శుభ దినం మన జన్మలకు లభిస్తుందా ?" అనుకొని అందరూ బాబాకు వందన చందన లర్పించారు.

ఓ మహా పురుషులారా ! మీరు యీ ఒక్క అధ్యాయంను చదివి, ఆచరించగలిగితే నేను ధన్యుడనౌతానని దాసగణు మహరాజ్ చెప్పచున్నాను.

33 అధ్యాయం - భక్త లీలామృతం సమాప్తం

5వ అధ్యాయం

శ్రీ సాయినాధా ! నీ పరిపూర్ణ కటాక్షం నాపై ఉంచు. గణనాధుడవు. పార్వతీ నాధుడవు, పాండురంగడవు నీవే ! సర్వ జీవులకూ జీవనాధారం కూడా నీవే. ఓ భక్తులారా ! బాబా పాదధూళి పాటి చేయని యీ దాసగణుని చేత, మన ప్రభువు యీ విధంగా పలికించున్నారు. యీ వేదవాక్కులు శ్రద్ధతో గావించి, ఆచరించి తరించమని మీ అందరిలో గల శ్రీ సాయికి నమస్సులర్పిస్తున్నాను.

దివ్య పురుషుల నామం చెవిని పడగానే కోటి జన్మల పాపాలు కూడా తొలగిపోతాయి. షిరిడీ నాధుడు శుక, వశిష్ఠ, జైమిని మహర్షుల వంటివాడు. శ్రీసాయీ గురువు ఆజ్ఞను

శిరోధార్యంగా స్వీకరించి పడమర దిక్కుకు "సేలూ" గ్రామం విడిచి ప్రయాణం సాగించాడు. సరిగ్గా ఔరంగాబాద్ పరిసర ప్రాంతానికి వచ్చాడు. అక్కడ గల మనోహర అరణ్య భూమిలో ఆగాడు. పూర్వం యదువంశపు రాజులు పాలనలో ఆ ప్రాంతమంతా ఉండేది. ఏకనాథ్ మహరాజుకు గురుదేవుడైన శ్రీ జనార్ధన స్వామివారు దివ్య పాదాలతో పునీతమైన దౌలతాబాద్. అక్కడ బాబా నిరంతర చింతన విరక్తి భావంతో కాలాన్ని గడుపుతుండేవారు. ఆత్మానంద సామ్రాజ్యంలో అమృతం సేవిస్తూ అహోరాత్రులు అన్యమెరుగక ఉండేవారు. ఇలా ఉండగా చాంద్‌భాయి తప్పిపోయిన తన గుర్రాన్ని వెతుక్కొంటూ ఈ ప్రదేశానికి వచ్చి చిదానంద పురుషుడై సర్వ ప్రపంచాన్ని మరచి ఒక చెట్టు నీడలో కూర్చొ శ్రీసాయిని ఇతడు చూచాడు. ఆకార సదృశః ప్రజ్ఞకి అన్నట్టు మానవతారమెత్తిన పురుషోత్తముని శ్రీసాయిచంద్ పాటిలుకు గోచరించాడు. సామాన్య మానవుడైన మనిషి వాసన కూడా లేని యీ మహారణ్యంలో క్రూర, మృగాలు మధ్యన యీ దివ్య పురుషుని ఆకారం జగుత్తనంతా ఆకర్షించినట్లుంది. అని దీర్ఘాలోచనలో మునిగిపోయాడు. అతనిని చూచిన శ్రీసాయి తనతో యీ అరణ్యములో తిరుగుచున్న ఒక బీద ఫకీరును ఓయీ చాంద్‌పాటిల్ నన్ను చూచి నీవేమీ భయపడనక్కరలేదు. యిలా దగ్గరకు రా ! అని సాయి మృదు మధుర స్వరంతో అతనిని పిలిచారు.. అప్పుడతని హృదయంలో గాబరా అంతా తగ్గి కుదుటపడింది. నెమ్మదిగా నడిచి వెళ్ళి సాయి దగ్గర కూర్చున్నాడు.

అలవాటు ప్రకారం చిలుంను తయారుగావిస్తున్నారు బాబా. పొగాకు చూర్ణం గావించి, చిలుం గొట్టంలో బాగా దట్టించి బాబాకు సమర్పించాడు చాంద్‌పాటిల్. "సాయీ ! నిప్పలేదు.

అనగా బాబా తన సటకా భూమిపై కొట్టగా వెంటనే భూమి నుండి నిప్పు బయటపడింది. దాంతో చిలుము వెలిగించారు. యీ మహాశక్తిని కనులారా చూస్తున్న చాంద్‌పాటిల్ శ్రీసాయి పాదాలపై వ్రాలాడు" మహాత్మా ! ఎన్నో జన్మలలో నేను గావించిన పుణ్య ఫలం మీ రూపంలో నాకు దర్శనమిచ్చింది. నేను నాలుగు రోజులుగా నా గుఱ్ఱం కొరకు తిరుగుచున్నాను. ఎక్కడో తప్పిపోయింది, అని చెప్పగా "పాటిల్ ఎందుకంత శ్రమ అదిగో కానవచ్చే కంచె ప్రక్కను మేస్తుందని శ్రీసాయి చెప్పగా, అలా వెళ్ళగా అతనికి గుఱ్ఱం దొరిగింది. చాంద్‌పాటిల్ పరమానందంతో తన గుఱ్ఱాన్ని తోలుకొని వచ్చి శ్రీసాయి కాళ్లపై పడి "దివ్య పురుషా ! నీవు మానవావతారంలో వచ్చిన అల్లావు. నా కన్నులను మాయక్రమ్మి యిక్కడే ఉన్న నా గుఱ్ఱాన్ని చూడలేక నాలుగు రోజులు నుండి యిక్కడే తిరుగుచున్నా" ననగా బాబా ! "బాయి చాంద్ ! యీ సృష్టంతా మాయలో పుట్టి మాయలోనే పెరిగి, తుదకు మాయలోనే అంతమౌతుంది. సుఖ దుఃఖాలు, లాభ నష్టాలు, యీ ద్వంద్వాలన్నీ భగవానుడు మానవులకిచ్చేడు. అనుభవింపమన్నాడు. "నీవు గుఱ్ఱం కోసం ఎంతో ఆరాటం పడ్డావుగాని, దానిలో నూరవవంతు అల్లా భగవంతుని కొరకు ఆరాటపడలేదే ? నీవే ఆలోచించుకొమ్మనగా చాంద్‌పాటిల్ మారుమాట్లాడకుండా తలదించుకున్నాడు. "సాయీ ! నాకు గుఱ్ఱాన్నిచ్చారు. అందువలన నా బండిలో వచ్చి నా గృహాన్ని పావనం చేయండి" ఆ మాటలు విన్న సాయి "మేము ఫకీరులం కదా ! మాకు గుఱ్ఱపు బండి ఎలా? ప్రస్తుతం నీతో నేను రాలేను. తరువాత ఆలోచిద్దాం" అనగా చాంద్‌పాటిల్ యింటికి వెళ్ళాడు. ఇంటి దగ్గర అతని మిత్రులంతా నీకీ గుఱ్ఱం ఎక్కడ దొరికిందనగా పాటిల్ వారితో జరిగిన చరిత్రంతా చెప్పాడు. ఆ దివ్య పురుషుని వలననే నా గుఱ్ఱం నాకు లభించింది. అతడు మన గృహానికి వస్తాడు.

చాంద్ పాటిలున్న ధూప్‌ఖేడా గ్రామంలో అతనింటికి బాబా ఆ మరునాడే వెళ్ళారు. ఆ గ్రామవాసులంతా బాబా వారి దివ్య దర్శనం గావించుకున్నారు. హిందువులందరూ బుద్ధ పురుషుడనీ, "ఔలియా" అని యువకులు బాబాను జూచి అనేక రకాలుగా అనుకున్నారు. అందరూ వారికి సాష్టాంగ నమస్సులందించారు. ఇంతలో పాటిల్ బావమరిది వివాహం షిరిడీలో ఏర్పాటయింది. అప్పుడు ఆ బృందముతో షిరిడీ వచ్చారు.

షిరిడీ యుగయుగాలుగా, తరతరాలుగా, పవిత్రమైనది. దాని పూర్వ చరిత్ర అద్భుతమైంది. అందువలననే పరమ పురుషుని పాదాలు షిరిడీ నేలలో నుండ పరమ పావనమైంది. శ్రీకృష్ణ పరమాత్మ జన్మించడం గోకులం, తాను నివసించినది మధురలో కదా ! బాబా వలన కుగ్రామమైన షిరిడి ప్రపంచ క్షేత్రామయింది. మహల్సాపతి చాలా పరిశుద్ధమైన మనస్సు గలవాడు. బాబా గుడికి రాగానే "ఇది హిందూ దేవాలయం యిక్కడకు రావాడానికి వీల్లేదు. మీరు మశీదులోనే నివసించాలి. యిక్కడ మీరుంటే మా హిందువులెవ్వరూ ఒప్పకోరని" అనగా దివ్య పురుషుడైన బాబా "సరే యీ రెండు మతాల వారినీ భగవానుడే కదా సృష్టించాడు. యిచ్చట రెండూ దేవుడు సృష్టించలేదు. మనుషులే కదా కట్టారు. పోని నీ మాట నేను కాదనను. దూరం నుండే నమస్కారాలందిస్తాను. చూడు నాయనా ! పండలీ పురాన పాండురంగస్వామికి పరమభక్తుడు చోళమేళా అనువాడు అచ్చట అర్చకులందరికన్నా మిన్నగా ఉండేవాడు. పరిశుద్ధమైన ఆత్మ గల పంచముడు. అపరిశుద్ధులైన అర్చకులకన్నా గొప్పవాడు కదా ?" అను శ్రీసాయి వేదవాక్కులు విని మహల్సాపతి ఆనంద సాగరాన తెలియాడాడు. అప్పడాతడు శ్రీసాయి

పద్మములపై పడి తమ దర్శనం వలన షిరిడీ గ్రామమంతా ధన్యమయింది. తమరు ఈ ఊరిలో మాతో ఉండిపోవాలని ఎంతో ప్రార్థించాడు. సాయీ ! మీరు మా మసీదులో ఉండి మమ్ముద్ధరించండి. బాబా వారితో కలిసి ఊరిలోకి వెళ్ళి మసీదులో స్థిరపడ్డారు. శ్రీసాయీ మహాత్ముడు అక్కడే ఉన్న ఒక వేపచెట్టు మొదట ఎన్నో రోజులున్నారు. వారికి ఏకాంత వాసం చేయడం ఎంతో ఆసక్తి. మశీదులో వారు నివసించే గద్దె (చిన్న తిన్నదానిపై ఒక గోనిసంచి) పై రాత్రీ పగలంతా తన కుడిచేయి మోకాలిపై వేసి, నిమిలి, తనయరవిందుడై యుండేవారు. తొందరగా గాబరా వారెరుగనే ఎరుగరు. ప్రతిరోజు సరిగ్గా 5 యిళ్ళకు మధ్యాహ్నం 12 గంటలకు భిక్షకు వెళ్ళేవారు. 1. నవాయీరామ్ 2. కుమార్ తాత్యాబా, 3. నందూ, 4. గణపతి 5. సుఖరామ్ వామన్ వీరి యిళ్ళే వారికి కాశీ అన్నపూర్ణ హస్తాలుగా ప్రతిరోజూ ఉండేవి.

ఆహా ! ఆ దివ్య పురుషునికి భిక్షయిడిన ఆ తల్లులెంత ధన్యులో ! శ్రీ సాయి దగ్గరకు దేవదాసను అతను ఒకరోజు వచ్చి మహాత్మా ! పరమ పురుషా ! సారాంశం గూర్చి నాకు ప్రసాదం యివ్వండి ? అనగా "దేవదాస్ విరాగానికి కాంతలవల్ల చాలా భయం, విశ్వామిత్రునంటివానికే ఏమి జరిగిందో తెలుసుకదా! ఎంత దూరంగా స్త్రీలకుంటే అంత ఆరోగ్యం కలుగుతుంది. పరమాత్ముని ఎంతగా ధ్యానిస్తే అంత మేలు. అహంకారం ముందుగా విడవాలి. అహంభావమును శబ్దం తన నిఘంటువులోనే లేకుండా చేసికొనాలి.

షిరిడీలో గల వేప వృక్షం ఎంత మహాపుణ్యం చేసికొన్నదో ! లేక, ఆ వేప వృక్షంలో గల మహా మహిమ ఎంతుందో ! శ్రీ సాయికే తెలియాలి. వారు నివసించే ప్రదేశం నాలుగు గోడల

మధ్యకాదు. నాలుగు దిక్కులు మధ్యగల భూభాగమంతా వారిది. ఫకీరులు ఆధ్యాత్మిక సామ్రాజ్యంలో సామ్రాట్టులు. వారికున్న భవనం సృష్టిలోగల మరి ఏ మానవునికీ లభ్యం కాదు. నిరంతర ధ్యాన నిష్టలో సర్వమూ మరచి ఉండగలరు. అహోరాత్రులు జాగృతిలో వేల సంవత్సరాలు గడుపగలరు. అటువంటివారు అవతార పురుషులు.

శ్రీసాయిని షిరిడీలో ఖండోబా దగ్గరే ఉండనివ్వలేదు. మొదటే పారద్రోలాడు. దానికి చాలా అర్థము. ఖండోబా పరమ శివుడు కదా ! పరమ శివుడు ఆదిభిక్షుడు. శ్రీసాయి రెండవ భిక్షువు. "యాచకో, యాచకో శత్రువు" కదా! అటువంటిప్పుడు యిద్దరు భిక్షువులు ఒక దగ్గర వుండగలుగుతారా? అందువలననే ఖండోబా వీరిని తరిమేశారు. అంతేకాదు బాబావారి ఆచరణ కార్యక్రమాలకు భయపడి, ప్రపంచలో అందరినీ అన్నివిధాల పట్టుకొని గాఢంగా కౌగలించుకున్న అన్ని సర్గుణాలు, వీరిని చూసినంతమాత్రం పరుగులు తీశాయి. బాబా గూర్చి వ్రాయలని నాకుంది. వారి గురించి వ్రాయాలన్న భాషలలో శబ్దాలలే లేవన్నాడు దాసగణు మహారాజ్.

బాబాను ఎవరితో పోల్చుకోవాలి. ఫకీరా ! వారి దివ్య సంస్థానంలో ఎప్పడూ శ్రీమంతులు కొలువు తీరి ఉంటారు. పోనీ మహాశ్రీమంతుడా? తన పొట్టకు నిత్యము నాలుగిళ్ళకు తిరిగే ఫకీరు. అందువలన మన పోలికలకందని అవతార పురుషుని గూర్చి వ్రాయడం చేతకాని దద్దమ్మను నేను వారి పాదపద్మాలు పట్టుకొని వారి నామ జపం చేసికొని నిరంతరం కూర్చువడమే మంచిదంటాను. మీరు అదే అనుకుంటు న్నారు కదూ మనము వారిని తెలుసుకొనలేము గాని జ్ఞాన ధ్యాన యోగులు మాత్రం కొంతరకైనా తెలికొనగలవారున్నారు.

గంగగిర్ అనే మహాజ్ఞాని ఒకరోజు షిరిడీగ్రామ వాసులను జూచి "అయో! మీరందరెంత తెలివితక్కువవారు ? నాలుగు దిక్కులకూ తన ప్రకాశాన్ని విరజిమ్ము అమూల్య రత్నాన్ని విడిచిపెట్టి ఎక్కడో ఉన్న సాధువుల దగ్గరకు వెళుతున్న మీ బుద్ధులు వెట్టి తలలు వేస్తున్నది. ఇతను అవతారపురుషుడు. సాధువులనే ఆకాశంతో ఇతను సూర్యదేవుని వంటివాడు. గిరులలో మేరు పర్వతం వంటివారు. సర్పములలో ఆదిశేషుని వంటివారు. మీ షిరిడీ వాసులందరూ కనులలో అంధకారంలో నుండి, యీ జగజ్యోతిని గుర్తించలేకపోతున్నారు. యీ పరమ పురుషుని నిరాదరణతో చూస్తున్నారు. ఇతను పావన దివ్య పాద స్పర్శతో మీ పాపాలను బాపుకొండి. యింతటి సంత్ రాజును సరిగ్గా ఆదరించి, మీరందరూ ధన్యులవండి, మీ దుఃఖాలు తొలగించుకొనండి అని గంగగిర్ సాధువు మన అందరిని హృదయాల్లో గల అనుమానవలను తన మాటలతో కడిగేశాడు. అనంతరం శ్రీసాయిని దర్శించి ఆనంద పరవశములతో జ్ఞానామృతాన్ని త్రాగారు. గోదావరీ గంగానదులు కలిసినట్లుంది. వారిద్దరి కలయిక.

గంగగిర్ మశీదుకు రాగానే బాబా సంతోషంతో "మశీదుకు మందిరం వచ్చింది. చాలా మంచిది" అని ప్రేమాభిమాన పురస్కారంగా బాబా గంగగిర్ మహరాజ్‌కు స్వాగతం పలికారు. సాయీ ఆయనతో "మనమిద్దరం కూడా ఒక కుటుంబంలోని వారమే. అందుకే నారాయణుడు అతని దగ్గరున్న మనిద్దరన్ని భూలోకానికి పంపి జ్ఞాన బోధ ప్రజలకు చేయమన్నాడు. వీళ్లని మంచి మార్గంలోకి మళ్లించమన్నారుగాని, వీరు మన మాటలు లెక్కచేయరు. గ్రామల్లో ప్రజలంతా కల్లు త్రాగటానికి, అలవాటుపడ్డారు. వేశ్య కాలిగజ్జెల సవ్వడిలో మనుసుల్ని

కలుపుతున్నారు. యీ సమయన లక్ష్మీనాధుడు మనకు పాలకుండనిచ్చి వీరందరికీ పంచమన్నారు. ఆపాలు మాకక్కరలేదంటున్నారు వీరందరూ, మనమేమి చేయగలం?

ఇక్కడ గల వారందరూ నన్ను జూచి అందరూ హేళన గావిస్తున్నారు. కొందరు సాయీ ఫకీరని, మరికొందరు, మన మతము కాదని వేరే మతమని అంటున్నారు. కొందరు నా దగ్గరకు వచ్చిన వారు వేదాంతపు పిచ్చిపట్టిందని నవ్వుచున్నారు, అనగా గంగగిర్ యిలా అన్నాడు "బాబా ! నా దృష్టీ అదే ! కొందరినైనా సత్య మార్గములోనికి త్రిప్పాలని చూస్తున్నాను. కాని వారు నా దారిని రాలేదు సరికదా, నన్ను పిచ్చివానిగా చూడాసాగారు. అందువలన ప్రజలకు ఏమీ చెప్పడం మానేశాను అనగా "సరే పోయినవారు పోతారు. వచ్చినవారినే బాగుచేద్దామన్నారు" బాబా వారిరువురూ సమర్ధులు కాబట్టి ఎన్నో విషయాలు ముచ్చటించుకున్నారు. తరువాత శ్రీసాయి గంగగిర్ మహరాజ్‌ను సాదరంగా సాగనంపేరు. బాబావారి జ్ఞానోపదేశం ఎంతో చిత్రాతిచిత్రంగా ఉంటుంది. దానిని వ్రాయడం నాకు చేత కాదు" అన్నాడు దాసగణుడు.

శ్రీ సాయి అనుగ్రహం భక్తుల హృదయాల్లో చొచ్చుకుపోతుంది. వారి బోధనా పద్ధతి హాస్య స్వార్ధకంగా కూడా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు వ్యంగ్యంగా, లాలనగా, పరిహాసంగా తీక్షణంగా ఆయా సమయాలను అనుసరించి ఉంటుంది.

గోదావరీ మాత నిత్యం లాలిస్తున్న పరమపావనమైన రాజమహేంద్ర నగరంలో "వాసుదేవానంద సరస్వతి" అను దివ్య పురుషుడు మకాంచేశారు. వారు దేశాటనగావిస్తూ, ప్రతి గ్రామములో గల ప్రజలకు భక్తి - జ్ఞాన - కర్మ యోగాలు బోధించి వారిని పునీతులను

గావిస్తున్నారు. వారు కేవలం ఋగ్వేదమూర్తిగా ఉండేవారు. వారి దర్శనానికి పుండలీక రావు (నాందేడు నివాసి) ఇంకా కొందరు రాజమండ్రి వెళ్ళారు. గౌతమీ నది గలగల ప్రవహిస్తూ రెండువైపుల వృక్షములతో పచ్చని పైరు పంటలతో తీయని నీరుతో ఎంతో హాయిని గొల్పే ఆ నదీమ తల్లి ఒడిలో కూర్చొని హాయిగా స్నానాదులాచరించారు. ఆ తల్లికి మంత్రజాలాన్ని సమర్పించారు. అనంతరం సరస్వతీ స్వామివారిని దర్శించారు. భయ, భక్తి, వినయ, సంభ్రమానందాలతో వారికి సాష్టాంగ ప్రణామములందించారు. వారందరికీ స్వామివారు ఆశీస్సులిచ్చారు. అచ్చట మాటలలో షిరిడీ గూర్చి ప్రస్తావన రాగా, వాసుదేవానంద స్వామివారు పరమానందంతో "సాయిబాబా వారు నాకున్న పెద్దవారు. నాకు జ్యేష్ఠుడు నాకు పూజనీయులు, వారి దివ్యశక్తి అపారమైనది. వారు అవతార పురుషులు వారి దర్శనం వలన ఎన్నో జన్మలలో గల పాపాలు పారిపోతాయి. అటువంటి మహనీయ నిదర్శనం మీరు చేసికొని ధన్యులవండి. అని చేతులెత్తి బాబాకు నమస్కరించి, ఒక కొబ్బరికాయను పుండలీకరావుకు స్వామివారు యిచ్చి దీనిని భద్రంగా నా అగ్రజునకు సమర్పించండి అన్నారు. పుండలీకరావుకు స్వామివారు యిచ్చి దీనిని భద్రంగా నా అగ్రజునకు సమర్పించండి అన్నారు. పుండలీకరావు కూడా వారిచ్చిన కొబ్బరికాయను శిరసా వహించి తీసికొని వెళ్ళారు. పుండలీకరావు కొన్నాళ్ళకు షిరిడీ, స్నేహితులతో కలసి బయల్దేరి వెళ్ళాడు. దారిలో ఆకలివేయగా ఒక దిగుడు బావి దగ్గర తమ దగ్గర ఉన్న కారపు అటుకులు తిని కారమగుటచేత తమ వద్దనున్న కొబ్బరికాయలలో నీరు త్రాగి ఆ గుజ్జు తిన్నారు. బాబాకు స్వామివారిచ్చిన టెంకాయను కూడా మరిచిపోయి తిన్నారు. తరువాత షిరిడీవారు వెళ్ళారు. మసీదులో బాబాను పుండలీకరావు దర్శించగానే "నా సోదరుడు నాకిచ్చిన

కొబ్బరికాయ నాకియ్యి, ఎందుకలావాడుకున్నావ్?" అని గద్దించారు బాబా. పుండలీకరావు నిలువునా నీరైపోయాడు. గడగడవణికిపోయాడు, "బాబా ! పొరబాటు జరిగింది. క్షమించండి. తమకింకొక టెంకాయ సమర్పించుకుంటాను" అని దీనంగా అనగా "పుండలీకరావు ! నాకు యింకొక కొబ్బరికాయ అక్కర్లేదు. నీవు ఎన్ని టెంకాయలిచ్చినా, నా సోదరుడు నాకిచ్చిన దానిని సాటి అవుతుందా ? సరేలే, జరిగిపోయిన దాని గూర్చి విచారింప నవసరం లేదన్నారు." భక్తులారా మనకు కానుపించని వాడు దేవుడు. మనముందర నిరంతరం సాక్షాత్కరించి, మన కష్టాలన్నిటినీ గట్టెక్కించి, మనందరకూ నిత్యమూ సుఖశాంతులందించే శ్రీసాయివారిని ఎవరిని చెప్పాలి ? ఎంతని చెప్పాలి?

52 అధ్యాయం - భక్త సారామృతం సమాప్తం

6వ అధ్యాయం

"ఓ బాబా ! నిన్ను నేను కీర్తించడానికి అర్హుడనేనా ? నాకు ఏ మంచి గుణాలున్నాయని, నన్నే నీ చరిత్ర వ్రాయమని ఎంచుకున్నావో నాకర్థం కాలేదు. సామాన్యంగా తప్పు గావించిన వారు రాజు దండన వలన శిక్షలను భవిస్తారు. కాని నీ సంస్థానములో అపరాధులకు శిక్షలు లేక నీఅభిమానములో అభయం లభిస్తుంది. యిది భక్తులకు వింతగా లేదూ ?

శ్రీసాయి వేపవృక్షం క్రింద నివాసమున్న రోజుల్లో వారి ముందు భక్తులు కొందరు కూర్చున్నారు. యిదిగో ! మీరందరూ జాగ్రత్తగా వినండి. ఒక సమాధి యిక్కడుంది. కాని దానిని మాత్రం మీరెప్పడైనా త్రవ్వారా ? చెప్పరాని ఆపద కలుగుతుంది. అందువలన మీరెప్పడూ ఎవ్వరూ దానిని త్రవ్వవద్దు. అనగా ఒకడు లేచి శ్రీసాయీ ! యీ ప్రాంతమంతా మహమ్మదీయుల గోరీలు కదా !" అన్నాడు. "యివన్నీ శ్మశానాలే" అని యింకొకడు. యిలా అక్కడున్న వారందరూ వాదోపవాదాలు చేస్తుండగా శ్రీసాయి "ఎందుకయ్యా యీ రాద్ధాంతం ? శరీరాలన్నీ మట్టే కదా !" అన్నారు. బాబా "కబీరు దాసు గంగానదీ తీరాన భౌతిక కాయం విడిచాడు. అప్పడు ముస్లింలు, హిందువులు కలహాలు తీవ్రంగా పెంచుకున్నారు. అల్లకల్లోల్లంగా ఒకర్ని ఒకరు చంపుకున్నారు. అప్పడు కబీరు భౌతిక శరీరం పత్రాలుగా, తులసీదళాలుగా సజ్జగా మారింది. అప్పడు ముస్లింలు సజ్జ పత్రాలూ, జాజి పూవులనూ ఊరేగించి తీసుకుపోయారు. హిందువులందరూ తులసీ దళాలను మంగళ మేళ తాళాలుతో తీసుకొని వెళ్ళారు. కబీరు మహాజ్ఞాని, అగుటచే "రాయ్ - రహీం - ఏక్ హై" అని ప్రజలందరికి ఉద్బోధించాడు. కబీరు భౌతిక కాయంగా భావించి తులసీ దళాలను తీసికొని వెళ్ళిన హిందువులు పరమపావనియైన గంగా నదిలో నిమజ్జనం గావించారు. అందువలన గంగలో గలసిన భౌతిక కాయాలకు సమాధులుండవు. అందుచేతనే గంగానది తీరంలో కబీరు సమాధి లేకపోవడానికి కారణం. యింక మహమ్మదీయులు తీసుకొని పోయిన సజ్జ ఆకులు జాజిపూలు దేశంలోగల అనేక ప్రదేశాల్లో సమాధులు నిర్మించారు.

మహమ్మదీయ రాజ్యాలు కబీరున్న కాలములో కొన్ని ఉండేవి. ఢిల్లీని అప్పడు నవాబులే పాలిస్తుండేవారు. ఒక మహమ్మదీయుడు పనిమీద ఢిల్లీ వెళ్ళి, మరల తన పని పడి కాశీగూడా

వెళ్ళాడతడు. సరిగ్గా అతడు వారణాసి వెళ్ళిన సమయంలోనే కబీరు భౌతికకాయ అంత్యక్రియ గూర్చి హిందూ - మహమ్మదీయుల్లో తీవ్రతరమైన సంక్షోభం రేగింది. ఇతడూ మహమ్మదీయుడే కదా! అందువలన భక్తితో అక్కడున్న సజ్జ పత్రాలు రెండు ఢిల్లీకి తెచ్చి అచ్చట సమాధి నిర్మించారు. అప్పడక్కడున్న వారిని చూచి "మీరందరూ ఎందుకిలా దివ్య పురుషులైన కబీరు దేహం గురించి తగవులతో తల్లడిల్లుచున్నారు. ముస్లిం - హిందువులను రెండు నేత్రాలుగా చేసికొని సమాన దృష్టితో చూసిన కబీరు నాకు గురువు. అప్పటి చరిత్ర నాకు బాగా తెలియుటవలన యీ సమాధి దగ్గరే నేను నివసిస్తాను. యీ స్థలం మహత్తర శక్తిని గూర్చి చెప్పడం నా తరం కాదు. గురు - భృగు (శుక్రవారాల్లో) యిచ్చట దీనిని పరిశుభ్రంగాంచిన వారిని సర్వదా రక్షిస్తాడు భగవంతుడు" అన్నారు బాబా.

తరువాత జరిగిన సంఘటనలు లెక్కలేనన్ని ఉన్నాయి. బాబా లీలలు అనంతాలు వాటిని వ్రాయడం ఎవరికీ సాధ్యం కాదు. హరిభావ్ దీక్షిత్ ఆంగ్ల విద్య బాగా చదివిన బ్రాహ్మణుడు అతడు షిరిడీలో బాబా నాశ్రయించి నివసించాడు. బ్రాహ్మణుడననీ, విద్యాధికుడననీ, భక్తుడననీ అహంకారం అతనిలో ఉండేది. కాని బాబా నాశ్రయించి వారి బోధలు నిరంతరమూ వినుటవలన వారి సందర్శనానికి వచ్చిన అనేక మంది దివ్య పురుషుల ఆశీస్సులూ, సంభాషణలను వినుటవలన అతనిలో గల అహంకారము మాయామైనది. తన నివాసంలో అతడు ధ్యానంలో ఉండగా అతని నేత్రాల నుండి ఆనంద భాష్పాలు నిండగా నివెూలితనయం నార విందములలో పాండురంగస్వామిఅతనిముందు సాక్షాత్కరించాడు. అప్పడు హరిభావ్ అపరిమితానంద సాగర తరంగ డోలికలలో ఊయలలూగాడు. ఆనందాద్భుతాలతో చెప్పలేని పరిస్థితిలో

మునిగిపోయాడతడు. అప్పడు తన హృదయములో "ఆహా ! శ్రీసాయీ అనుగ్రహము వలననే నాకు పాండురంగని చూచే భ్యాగం లభించిందని అనుకున్నాడు. ఆ పరమ పురుషుడు సందర్శనం అయిందన్న, నాకు ఏమి భాగ్యముంది? అయినా ఇదంతా శ్రీసాయినాధుని అనుగ్రహమని వెంటనే అతడు మసీదుకు వెళ్ళగానే "ఏమి హరిభావ్ ? నీ మనస్సులో ఎన్నాళ్ళ నుండో ఉన్న కోరిక యీరోజు తీరిందా? పాండురంగ దర్శనమయింది కదా ! ఆ నీలమేఘశ్యాముని వేదాలే వర్ణింపలేక "నేతి - నేతి" అని చివరకు మౌనము వహించాయి. అనగా, హస్తాలు జోడించి శ్రీసాయీ ! ఏమి లీలలు ? వాటిలో గల అనుగ్రహ తత్వాన్ని వివరింపనూ మాకు సాధ్యమవుతుందా ? మీవల్ల మాకు సర్వ భాగ్యాలూ లభిస్తాయి. మీరు మాతృ పితృమూర్తులు మీ పాద పూజలో నిరంతరం నా మనస్సు నిల్చునట్లుగా నన్ను కటాక్షించండి? పాండురంగ విఠలుని సాక్షాత్కారం మీరు గావించిందే కదా ! ఇకపోతే యీ జగమంతా శ్రీసాయి మయముగా గోచరించే పరిస్థితిని నాకు కల్గింపు. అదే నా కోరిక "అనగా "హరిభావ్! అది కూడా నీకు సిద్ధిస్తుంది. తొందరపడకు" అన్నారు బాబా.

దీక్షిత్ బాబా భక్తిలో చందోర్కర్ మొదలైన వారినందరనూ మించిపోయిన అచంచలమైన విశ్వాస సామ్రాజ్యాన్నేలినవాడు. అంతర్ముఖ ఆత్మ సందర్శన గావించుకున్నవారు. సర్వమూ శ్రీసాయిగా భావించిన వారు కూడా. గురుభక్తిలో సర్వ సమర్పణ గావించుకున్న వారికి పరమ పురుషుని సాక్షాత్కారం ఎందుకు లభించదు ? అలా అనుకుని తన సర్వస్వమూ శ్రీసాయికి సమర్పణగాని సజ్జన సత్య శాంతి మయ సద్గుణ జీవనుడే దీక్షిత్ అని శ్రీసాయీ భక్తులందరూ తెలిసికొని అతని అడుగుజాడల్లో నడువవలసిందిగా అందరినీ ప్రార్థిస్తున్నానన్నాడు దాసగణుడు.

మంచి వినయ వివేక విశ్వాస విషయ పరిజ్ఞానం కలిగి, నిరంతరం గాయత్రీ మాత ఒడిలో ఓలలాడిన గుజరాతీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించాడు మేఘుడు. దృఢకాయంతో జడలుకట్టిన తలతో అనునిత్యం "ఓమ్ నమశ్శివాయ" అను పంచాక్షరీ మహా మంత్రాన్ని నాలుకపై నర్తింపచేసుకునేవాడు. అనుష్ఠానమందు అత్యంత శ్రద్ధాళునైన బ్రహ్మచారి. హరివినాయక సాఠేతో కలిసి అతడు షిరిడీ వచ్చాడు. మేఘుడు బ్రహ్మ ముహూర్తంలో లేచి చన్నీట స్నానం చేసి శరీరమంతా విభూతి దాల్చి, త్రిపుండ్రాలు లలాటన తీర్చి లేడి చర్మముపై పద్మాసనముపై కూర్చొనేవాడు.

తపోశక్తితో అతని దేహం ద్విగుణీకృత తేజః పుంజాన్ని విరజిమ్మేది. శివ ధ్యానంలో నున్నప్పడు అతడు రెండవ జలంధరునిలాగ కానవచ్చేవాడు. మేఘుడు మూడు సంధ్యలందూ శ్రీసాయినాధుని దర్శించుకొనేవారు. మసీదులో బాబా అతని దృష్టిలో పరమ శివ స్వరూపునిగానే భావించేవాడు. అందువల్ల అతడు ఓమ్ నవమశ్శివాయః అనే మంత్రన్ని జపిస్తూ బాబా పాద పద్మాలకు సాష్టాంగ వందన సమర్పణ గావించి, వారి పాదాలను బిల్వ పత్రాలతో పూజించేవాడు. షిరిడీకి 5 మైళ్ళ దూరంలో గల గోదావరి నదిలో స్నానం గావించి, ఆ పవిత్ర తీర్థాన్ని తీసికొనివచ్చి ఆ తీర్థాభిషేకం బాబాకు గావించిన మహా బాబా భక్తుడు. ఎవరైనా "ఎందుకింత శ్రమపడి అంత దూరం నుండి తీర్థాన్ని తెచ్చి అభిషేకం చేస్తున్నావు? ఇచ్చట జలంచాలదా? అని అడుగగా కేవలం కాశీ విశేశ్వర స్వామి వారి అభిషేకానికి పావన గంగా తీర్థం కావాలి. చాలా దూరాన అది ఉంది కాబట్టి గోదావరీ తీర్థం. దక్షిణ గంగ కాశీ అగుట వలన యీ తీర్థంతో అభిషేకం చేస్తున్నాననేవాడు బాబా మేఘుని భక్తి తాత్పర్యాలకు ముగ్ధుడై ప్రసన్న భావముతో ఆయనకు ఒక పరమేశ్వర లింగాన్ని

ప్రసాదించాడు. మేఘుని చరిత్ర చాలా ఉన్న యిందులో ఇంత మాత్రమే వ్రాయబడింది. ఇక బాబా ఎవరు ఏ విధమైన భక్తి ప్రపత్తులతో పూజ చేస్తే వారికి ఆవిధంగానే దర్శనమిచ్చేవారు, శైవులకు, శివునిగా, వైష్ణవులకు మహా విష్ణువుగా, మహమ్మదీయులకు అల్లాగా దర్శనమిచ్చేవారు. శ్రీసాయి దగ్గర ఒక యిటుక ఉండేది. ఆ యిటుకలోయే కిటుకుందో, దానిని శ్రీసాయి తన ప్రాణంతో సమానంగా చూచుకొనేవారు. వారికి ఆ యిటుక పండుకున్నప్పుడు తలగడయ్యేది.

ఒకరోజు నానా నమస్కారంతో "సాయీ ! నీకు మంచి తలగడ కుట్టించి యిస్తాను. ఆ యిటుకను ఆవల పారవేయండి? అన్నాడు. "నానా ! ఆ ఇటుక నా గురుదేవుని ప్రసాదము. నీవు ఎన్ని యిటుకలిచ్చినా దానితో సమానమౌతాయా ? యీ ప్రపంచమంతా దీనితో సమానం కావు. దీనిలోనే నా ప్రాణము ఉంది. యిది ఏమాత్రమైన ముక్కలయిందా ! నేను చనిపోతాను. నా పరమ గురు చరణాలు దీనిని స్పృశించుటచేతనే దీనికి నా శిరాన్ని మోపి నా పరమ గురువుకు కృతజ్ఞతాంజలులు సమర్పించుకుంటున్నాను. ఎవరు గురుదేవుని చరణాల విందాలపై శిరముంచుతారో వాని నీడ కూడ పరమ పవిత్రమౌతుంది. మీరందరూ నా పాదాలకు సమస్కరిస్తారు. యీ యిటుకపై నా గురువు చరణాలుంచి ఆశీర్వదించి నాకిచ్చారు. అందువలననే దీనిని విలువ నా గురువేయిందున్నారు. అందుచేత దీనిపై నా తల ఉంచి పండుకుంటాను. నా పరమ గురువు వేంకటేశ్వరస్వామిలో ఐక్యమైనారు. వేంకటేశ్వరుని చరణ ముద్రలే యీ యిటుకపై ఉన్నాయి. యిప్పడు యీ యిటుక మాహాత్మ్యం మీకు తెలిసిందా ?" అన్నారు సాయి. నానాతో సహా అక్కడున్నవారంతా బాబా పాదాలపై బడి భక్తి పారవశ్యంలో మునిగారు.

బాబాపై అపార భక్తి విశ్వాసాలు చూపించిన చందోర్కర్ 1923 శ్రావణ మాసాన శ్రీసాయిలో ఐక్యమయ్యాడు. పార్శీ మతానికి చెందినవాడు రతన్ జీ. తన కుటుంబముతో బాబా దర్శనానికి రతన్‌జీ షిరిడీ బయల్దేరాడు. ఇతడు మంచి సంస్కార సంపన్నత, సద్గుణములు గల సహృదయుడు. రతన్ జీ బాబా దర్శనానికి వెళ్ళే రోజు మిత్రులందరూ, అన్ని జాతులవారికీ తేనేటి విందిచ్చి పరమానంద మందాడు. ధనవంతుడైన ధనమదము ఏమాత్రమూ లేనివాడీతడు. రతన్ జీ తేనేటి విందులో మిత్రులంతా కూర్చొని ఉన్నారు. అదే సమయాన మౌలానా సాహెబ్ అను దివ్య పురుషుడు అక్కడకు వచ్చారు బ్రహ్మ తేజస్సులో నున్నవారిని భక్తి విశ్వాసాలతో తేనేటి విందారగింపమని రతన్ జీ ఆహ్వానించాడు. విందు బాగా జరిగింది. వారి మెడలో పూలమాల అలంకరించి, కొబ్బరికాయ సమర్పించాడు. రతన్ జీ "రతన్ జీ ! నీవు తొందరగా షిరిడీ వెళ్ళు. వెళ్ళిన వెంటనే సాయికి నా సలాం అందించు. బాబాతో సమానులు యీ సృష్టిలో నీకెక్కడా లభించరు. నీకు ముందుముందు తెలుస్తుందిలే ! నీ మనస్సులో గల కోరిక కూడా నెరవేరే సమయమాసన్నమయింది" అన్నాడు. వెంటనే మౌలానా వెళ్ళిపోయాడు. అనంతరం రతన్ జీ షిరిడీ వెళ్ళి బాబా దర్శనం చేసుకొనగా ! ఆహా ! వచ్చావా ? నీ కోసమే చూస్తున్నాను. నీవు దక్షిణ యివ్వడానికి ఉందా?" అన్నారు బాబా. "తమ శలవు ఎంత కావలసిన అంత సమర్పించు కుంటానని" రతన్ జీ అనగా "అయిదు రూపాయలు చాలు" నన్నారు బాబా. రతన్‌కి ఏమీ తోచలేదు. "బాబా అయిదు రూపాయలే అడిగేరేమి? ఇందులో ఏదైనా పరమార్థముందా?" అనుకొనుచుండగా, రతన్ జీ ! ఏమాలోచిస్తున్నావు ? నువ్వు షిరిడీ బయల్దేరే ముందు నీ మిత్రులందరికీ తేనేటి విందుకు సిద్ధమౌతుండగా నేను వచ్చాను. నాకు నువ్వ ఫలహారం పెట్టావు

కదా !" అన్నారు బాబా. అప్పుడు మౌలానా సాహెబ్‌కు అన్నీ సమర్పించాడు. వెంటనే బాబా కాళ్ళపై నమస్కరించి "మహాత్మా ! తమ లీలా విలాసాలు నావంటి వారికి ఎలా అర్థమౌతాయని చెప్పి బాబా ఆశీస్సులంది యింటికి వెళ్ళాడు. కొన్నాళ్ళకు శ్రీసాయీ ప్రసాదముగా రతన్ జీకి కుమారుడు కలిగాడు.

దీనవలన మనకు తెలియవచ్చినదేమనగా బాబా పూజకు మనము ఎంత ఖర్చు చేసినా అంతా బాబాకే చెందుతుందని ఎరగాలి. పూర్వము జ్ఞానేశ్వర్ - తుకారమ్ - ఏకనాధుడు మొదలైన దివ్య పురుషులే. అట్టివారే సాయిబాబా. వారికి నా వందన సహస్రాలు సమర్పిస్తున్నాడు దానగణుడు. ఒకమారు "సాయీ ! నాకు మీరద్భుతాన్ని కనపరచండి?" అని అడుగగా, వారి పాదాల నుండి పరమ పావన గంగను పుట్టించి నన్ను పరమానంద సాగరములో మునకలు వేయించారు.

శ్రీసాయి గావించే లీలా విలాసాలకు లెక్కేముంది.? వాటిని గూర్చి వ్రాయడానికి నాకు శక్తిలేదు. 1918 ఆశ్వీయుజ శుద్ధ దశమి, మోహాఅంలో మధ్యాహ్నం రెండవ జాముున కూర్చున్నట్లుగ భౌతిక కాయాన్ని విడిచిపెట్టారు. ఆరోజు విియదశమి. యిలా షిరిడీలో బాబా సమాధి అయ్యాడు. నాకొక కల వచ్చింది. శ్రీరాముడగు బాబా సీమోల్లంఘున చేసి వైకుంఠాన్ని చేరుకున్నారు. యిక బాబా భౌతికకాయాన్ని మహా వైభముగా కాకా ఆధ్వర్యములో బూటీవాడాకు తీసికొని వెళ్ళి అచ్చట సమాధి గావించారు. మహాధనవంతుడైన గోపాల ముకుందబూటీ శ్రీసాయీ అన్న పంచ ప్రాణాలు అర్పించగల భక్తాగ్రేసరుడు. బాబా లేరని ఏ భక్తుడూ అనడు.

ఎవకి మట్టుకు వారిని శ్రీసాయి వారి కార్యాలన్నీ విజయము గావిస్తున్నారు. చందోర్కర్ - బూటీ - మహాజని - రేగే - టెండూల్కర్ యింకా ఎందరో బాబా భక్తులున్నారు. వారందరి గూర్చి చెప్పడానికి నాకుతరమౌతుందా?

53 అధ్యాయం - భక్త సారామృతం సమాప్తం

7వ అధ్యాయం

శ్రీసాయినాథుడే నా గురువూ, తల్లీ, తండ్రి, దేవుడు. నాచేత ఏమి వ్రాయిస్తున్నాడో నాకే తెలీదు. ఆయన పాద పద్మాలే గతి. ఆయన తప్ప యీ సృష్టిలో నాకింకెవరూ లేరు. ఆయన దివ్య చరిత్ర వ్రాయవాడనా? యింతకన్నా తప్పిదమేముంది?

చందోర్కర్ చాలా సద్గుణములు కలవాడు. చందోర్కర్ వారి వంశ నామం. పేరు నారాయణ. మంచి కర్మిష్ఠి. ఒకనాడు నానా - లక్ష్మణ్ మారుతి మొదలైన సాయీ భక్తుల సమావేశమయి. అందరూ మశీదులో నున్న ద్వారాకామాయిని చూచి మనసారా ఆనందిస్తూ అందరూ బాబా వారిపైపే నేత్రాలప్పగించి చూస్తున్నారు. అప్పుడు చందోర్కర్ నమస్సులతో శ్రీసాయీ ! మిమ్ము ఎన్నిమార్లు ప్రశ్నించినా చెప్పలేదు. మాపై మీకు కోపమా ? అవతారమూర్తివైన నీవే మాపై ఆలకవహిస్తే మాకింక దిక్కెవ్వరు ? అనగా "భలేవాడవయ్యా ! నాకెవరికైనా కోపముండదు.

తండ్రికి బిడ్డలపై కోపముంటుందా ? నానా ! యింతకముందు నేను చెప్పిన విషయాలన్నీ జ్ఞాపకముంచుకొని, యిప్పుడు చెప్పబోవునవి అత్యంతాసక్తి శ్రద్ధా భక్తులతో అలకించండి.

"సాధన చతుష్టయములో మంచి సంస్కారము సంపాదిస్తే దాని మూలంగా బ్రహ్మ జ్ఞానము అలవడుతుంది. సాధన అనగా తానే అన్ని విషయాల్లో తీర్చిదిద్దుకొనడానికి మనమెంచుకొనే ఉపాయాలనే సాధనలంటారు. అవి నాలుగు రకాలుగా ఉంటాయి. నిత్య - అనిత్య వస్తువు, వివేకము - వైరాగ్యము, శమదమాది షట్కము, ముముక్షత్వమూ, యీ నాలుగింటినే సాధన చతుష్టయముగా భావిస్తారు. యిలా విపులంగా అందరకూ అర్థమైటట్లు అమృతగంగా ప్రవాహంలో తన వాక్కులను భక్తుల హృదయాల్లో నింపారు. "నానా! ఆత్మకు ఏమాత్రం బేధము లేదు. సృష్టి అందరియందు గల ఆత్మ ఒక్కటే. యిలా పరబ్రహ్మ స్వరూప స్వభావాలను ఎన్నో వివరించారు బాబా. అప్పడందరూ సమర్థులగు బాబా వారి బోధలు వినగలిగేరన్న ఎంత యోగముండాలి. నావంటి మూఢుడు వ్రాయగలడా? అందువలన మీరందరూ నన్ను క్షమింపవలసినది బాబాకు సహస్ర వందనలందించుచున్నాను.

శ్రీ షిరిడీ సాయి మహారాజా! నీ కృపకు పాత్రునిగా నన్ను చేసికో ! కరుణా వరుణాలయా ! నీవు నాచేత నీ చరిత్ర ప్రపంచములో శాశ్వతముగా నిల్చునట్లు సువర్ణాక్షరాలతో "వ్రాయించుకో అన్నారు. శ్రీదాసగణు మహారాజు.

సమర్థ శ్రీసాయి సందర్శనానికి ఒక మాసములో వచ్చిన ధనస్సంక్రమణానికి భక్తులెందరో వచ్చారు. బేరే - నానా - నిమోన్‌కరు - మారుతి మొదలగు వారంతా ఆనందంగా మసీదులో

కూర్చున్నారు. అప్పడు నానా నమస్కరించి "యిది వరకు అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. యిప్పడు వివరించండి?" అనగా బాబా "నానా ! నేనెప్పడూ మీకోరకే యీ మశీదులో తలుపులు లేకుండా ఉన్నాను. నాకు వేరే పని లేదు. నా సర్వస్వమూ మీదే. నన్న మీరు దోపిడీ దొంగల్లాగ దోచుకొనండి. యింక నాకేదీ మిగలనివ్వవద్దు. మీ అందరి భాగ్యమే నా భాగ్యం. మీరందరూ సర్వకాల సర్వావస్థలందూ భగవానుని నామాన్నే జపించండి. నేనూ మీ అందరినీ రక్షించమని అ అల్లాను నిత్యం వేడుకుంటున్నాను. నేను మీకు తెలిపిన యీ భక్తి భావన అంతా అందుకున్నారు కదా !

ముఖ్యంగా తెలిసి కోనవలసింది సామవేదం. ఇది నాలుగు వేదాల్లో ఒకటి. తక్కినవి ఋగ్వేదం - యుజుర్వేదం - అధర్వణ వేదం. యీ పవిత్ర గ్రంథాల్లో దేవుని బ్రహ్మతత్త్వంగా వర్ణించారు. ప్రతి మనిషిలో జీవాత్మ అంటారు. బ్రహ్మ శబ్దం బృహ్ధాతువు నుండి వచ్చింది. దీనికి "విస్తరించడం" అని అర్థం. వేదాలు నాద రూపాలు, ఆ నాదాలను తపో మూర్తులైన బ్రహ్మర్షులైన బ్రహ్మర్షులు మొట్టమొదట విన్నారు. వేదాల్లో లక్ష మంత్రాలున్నాయి. బ్రాహ్మణులు మూలంగా అవి బహుభద్రంగా యీనాటికీ ఉన్నాయి. మన మాటలన్నీ వేదాల్లోనివిగా తెలిసికొనండి. మీరే నవతరం భగవానునిపై భక్తినే నెలకొల్పుకోండి. అదే మీకు వేదాలని, బాబాగారు నానా మొదలైన వారందరకు తెలిపారని దాసగణు మహారాజు మనకు తెలిపాడు. మనం బాబా నామ జపాన్ని గావించుదాం.

57 అధ్యాయం - సంత్‌కథామృతం సమాప్తం

శ్రీ సాయినాథ
స్తవన మంజరి

1. హే సర్వాధారా మయూరేశ్వరా! సర్వసాక్షీ గౌరీకుమారా॥
హే అచింత్యా లంబోదరా । పాహి మాం శ్రీగణపతే ॥

భావము : యీజీవులందరికీ నీవేదిక్కు. పార్వతీపుత్రా శ్రీగణనాథా అచింత్యా నీకు నమస్సులు, నన్నుబ్రోవు.

2. తూం సకల గణాంచా ఆది ఈశ్। మ్హణూని మ్హణతీ గణేశ్॥
తూం సంమత్ సర్వ శాస్త్రాంస్ । మంగళరూపా ఫాలచంద్రా ॥

గణాలకు రాజువు. సమస్త శాస్త్రాలూ నిన్ను నితిస్తున్నాయి. ఫాలచంద్రా! సర్వ మంగళ రూపా నన్నురక్షింపుము.

3. హే శారదే వాగ్విలాసినీ । తూం శబ్ద సృష్టీచీ స్వామినీ॥
తుఝేం అస్థిత్వ మ్హణూనీ । వ్యవహార చాలతీ జగతా చే ॥

మాతా వాణీ ! నీవే శబ్దాలను సృష్టిస్తున్నావు. ప్రపంచ వ్యానీవలననే జరుగచున్నాయి.

4. తూం గ్రంథ కా రాచీ దేవతా ।తూం భూషణ దేశా చేం సర్వథా ॥
తుఝీ అవఘ్యాంత్ అగాధ సత్తా । నమో తుజసీ జగదంబే ॥

కవులకు ఆధారమవు. ఆరాధ్య దేవతము, భూమికి భూషణ,మవు ఊహకందని శక్తివి నన్ను రక్షించు.

5. హేపూర్ణ బ్రహ్మం సంతప్రియా। హే సగుణ రూపా పండరీరాయా॥
కృపార్ణవా పరమ సదయా । పాండురంగా నరహరే॥

ఓ పూర్ణ బ్రహ్మ! సగుణ రూపా ! పండరీరాయా! కరుణా వరుణాలయా! మమ్ము రక్షించు.

6. తూం అవఘ్యాంచా సుత్రధార్ । తుఝీ వ్యాప్తీ జగభర్॥
అవఘీం శాస్త్రేం విచార్ । కరితీ తుఝ్యా స్వరూపా చా ॥

హే! జగన్నాటకాధారా ! జగద్వ్యాపీ ! నిన్ను సర్వశాస్త్రాలూ కొనియాడు చున్నాయి.

7. పుస్తక జ్ఞానీ జేజేకోణీ । త్యాం తూం న గవససీ చక్రపాణీ ॥
త్యా అవ ఘ్యా మూర్ఖానీం । శబ్ద వాద కరావా ॥

ఓ చక్రపాణీ ! కేవలం పుస్తకాన్నే నమేమవారు నిన్నేరుగలేరు, వారా భాషా భేషజాల్లోనే చిక్కిఉంటారు.

8. తులా జాణతీ ఏకసంత్ । బాకీచే హోతీ కుంఠిత్ ॥
తులా మాఝా దండవత్ । ఆదరేం హా అష్టాంగీం ॥

సాధు భావులే నిన్ను తెలుస్తారు. తక్కినవారు చీకటిలో చిందులాడు తారు. నీకు వందనాలు. నన్ను దయచూడు.

9. హే పంచవక్త్రా శంకరా । హే నరరుండ మాలాధరా ॥
హే నీలకంఠా దిగంబరా । ఓంకార రూపా పశుపతే ॥

ఓఐదుముఖాలుగలవాడా ! కపాలధరా ! నీలకంఠా! దిగంబరా ! ఓంకారా రూపా ! పశుపతీ ! నన్ను రక్షించు.

10. తుఝేం నామ జ్యాచే ఓఠీం । త్యాచేం దైన్య జాయ ఉఠా ఉఠీ ॥
ఐసా ఆహే ధూర్జటీ । మహిమా తుఝ్యా నాం వాచా ॥

నీనామ జపముచేయువారి దారిద్రాన్ని వెంటనే పోగొడతావు. ధూర్జటీ! నీ నామ గొప్పతనమది.

11. తుఝ్యా చరణాం వందూన్ । మీ హేం స్తోత్ర కరీతోం లేఖన్ ॥
యాస కరావేం సాహ్య పూర్ణ । తూం సర్వదా నీలకంఠా ॥

ఓ నీలకంఠా ! నీపదాలకు వందవనముచేసి యీ గ్రంథాన్ని వ్రాయపూనాను. నీ సంపూర్ణ సహాయముతో యది వ్రాయించు.

12. ఆతాం వన్దూం అత్రి సుతా । ఇందిరా కులదైవతా ॥
శ్రీ తుకారామాది సకల సంతా । తేవీం అవఘ్యా భావికాంసే ॥

అత్రిపుత్రునకు సమస్యలు, నా ఇలువేలుపు శ్రీమహాలక్ష్మికి వందనాలు. తుకారామాదులకు నమస్కారాలు. భూమిమీద గల గొప్పవారికి వందనములు.

13. జయ జయాజీ సాయీ నాథా । పతితపావనా కృపావంతా ॥
తుఝ్యాపదీం ఠేవితో మాథా । ఆతాం అభయ అసూందే ॥

ఓ సాయీశ్వరా ! నీకు జయము. పతితపావనా ! కృపాకరా! తమపాదాలపై నాతల ఉంచాను. నాకభయమిడి రక్షించు.

14. తూం పూర్ణబ్రహ్మో సౌఖ్యధామా । తూంచి విష్ణు నరోత్తమా ॥
అర్ధాంగీ తీ జ్యాచీ ఉమా । తోకామారీ తూంచ కీం ॥

ఓ సాయీశా! బ్రహ్మవు, శ్రీ విష్ణుడవు, నీవే యీశ్వరుడవు సర్వమూ నీవే ప్రభూ !

15. తూం నరదేహధారీ పరమేశ్వర్ । తూం జ్ఞాన నభీంచా దివకర్ ॥
తూం దయేచా సాగర్ । భవరోగ ఔషధీ తూం ॥

నీవునరరూప పరమేశ్వరుడవు. జ్ఞానాకాశ సూర్యుడవు, దయానిధివి, పుట్టురోగాలు బాపువైద్యుడవు.

16. తూం హీన దీనాం చింతామణీ । తూం తవ భక్తాం స్వర్ధునీ ॥
తూం బుడతి యాంనా భవ్యతరణీ । తూం భీతాంసీ ఆశ్రయ ॥

నీవు దీనచింతామణివి. పావన గంగవంటివాడవు. భవజలధిలో మునుగువారలను తీరానికి చేర్చువాడవు. భయకలవారికి అభయమిత్తువు.

17. జగాచేం ఆద్య కారణ్ । జేం కాం విమల చైతన్య ॥
తేం తుమ్హీచ ఆహాం దయాధన్ । విశ్వహా విలాస తుమాచా చి ॥

జగతికి ఆద్యుడవు. చైతన్యమునీవు, కరుణాజలధివి. యీ ప్రపంచ మంతా నీలీలలే ప్రభూ!

18. ఆపణ జన్మ రహిత్ । మృత్యుహీనా ఆపణాం ప్రత్ ॥
తేంచ అఖేర్ కళూన యేత్ । పూర్ణ విచారేం శోధితాం ॥

జననమరణాలు నీకులేవు. జ్ఞానులే నిన్ను తెలిసికొంటారు. సృష్టి ధర్మముగా శరీరాన్ని విడిచావు. " నాసమాధి నుండి సమాధాన మొస్తుంది" అన్నావు ప్రభూ !

19. జన్మ ఆణి మరణ్ । హీం దోన్హీ అజ్ఞాన జన్య ॥
దోహోం పాసూన్ అలిప్త ఆపణ్ । ములీంచ మహారాజా ॥

చావుపుట్టుకలు అజ్ఞానము నుండి వచ్చాయి. నీవు పరబ్రహ్మోనివి. నీవే రెండింటికి అతీతుడవే ! వాటిని శాసిస్తావు.

20. పాణీఝుర్యాంత్ ప్రగటలేం । మ్హణూన్ కాంతేథే ఉపళలేం ॥
తేం పూర్వీచ హోతేం పూర్ణభరలేం । ఆలేం మాత్ర ఆంతునీ ॥

కుండములో నీరు అందే పుట్టింది. భూమిలో యెప్పటి నుంచో ఆ పూట ఉండును.

21. ఖాచేంత్ ఆలేం జీవన్ । మ్హణూని లాధలేం అభిధాన్ ॥
ఝురా ఐసేం తిజ లాగూన్ । జలాభావీం ఖాంచచి ॥

కుండమును నీరుండ జలకుండ మగును. అంది ఆర్చుకుపోతే కుండ మిగులుతుంది.

22. లాగలా ఆణి ఆటలా । హేం ములీం ఠావేం స జలా ॥
కాంకీం జలఖాంచేలా । దేత నవ్హతేం మహత్వములీం ॥

నిండడము, ఆర్చుకు పోవడమూ కుండకే. అలాగే బ్రహ్మాహంశగల జీవునికి చావుపుట్టుకలులేవు. శరీరానికే అన్నీ.

23. ఖాంచేసే మాత్ర అభిమాన్ । జీవనాచా పరిపర్ణ్ ॥
మ్హణూన తేం ఆటతాం దారుణ్ । దైన్యావస్థాయే తిసీ ॥

నీరుగల కుండ , ఆ నీటివల్ల అహంకరిస్తుంది. ఆ నీరార్చుకుపోతే దానిబ్రతుకంతే.

24. నరదేహ హే ఖాంచ ఖరీ । శుద్ధ చైతన్య విమల వారీ ॥
ఖాంచా అనంత హోతీ జరీ । తరీ న పాలట తోయాచా ॥

మానవశరీరమే కుండ. చైతన్యము నీరు. యీకుండలెన్ని ఉన్నా అందులో నీరొక్కటే.

25. ఐశా ఖాంచా ఆజవర్ । బహుత్ ఝూల్యా భూమీవర్ ॥
హల్లీం అజూన హోణార్ । పుఢేం హీ కాలావస్థేనేం ॥

యీ భూమి అటువంటి కుండలను ఎన్నో చూసింది. యింక యెన్నో చూడగలదు.

26. త్యా ప్రత్యేక ఖాంచే ప్రత్ నిరాళే నాంవరూప మిళత్ ॥
జేణేం కరూన్ జగతాంత్ । ఓళఖ్ త్యాంచీ పటతసే

యిన్ని కుండలూ అన్ని పేర్లతో నున్నాయి. ప్రళయకాలము వరకూ అలాగే వాటిని పిలుస్తారు.

27. **ఆతాం చైతన్యాప్రత్ । మీ - తూం మ్హణేం నా ఉచిత్ ॥**
కాం కీం జే థేం న సంభవతేం ద్వైత । తేంచి చైతన్య నిశ్చయేం ॥

జగత్తులో యీకుండలందు ఉండే చైతన్యజలమొకటే. అందువలన తానెవడు పయివాడెవరు ?

28. **ఆణి వ్యాప్తీ చైతన్యా చీ । అవఘ్యా జగాతాయీం సాచీ ॥**
మగ మీ-తూం యా భావనేచీ । సంగత కైసీ లాగతే ॥

సర్వమూ గల చైతన్యము ఉండగా తానూ-యితరులను ద్వంద్వము యేది?

29. **మ్హణూన అజన్మా ఆపణాం, మీ మ్హణతసేం దయాధనా ॥**
అజ్ఞాన నగచ్చా కందనా కరణ్యా వ్హావేం వజ్ర తుమ్హీ ॥

కావున ప్రభూ ! జన్మయేలేని నీవు హిమాలయముగా నా పాపము పెరిగింది. నీ దయా వజ్రమున దానిని ఛేదించు.

30. **జలమేఘ గర్భీ చేం । ఏకపణేం ఏక సాచేం ॥**
అవతరణే భూవరీ హోతాం త్యాచే । భేద్ హోతీ అనేక్ ॥

మేఘాలనీ ఒక్కలాంటి నీటినే యిస్తాయి. భూమిపైపడి అనేక రూపాలనందును.

31. **జేం గోదేచ్చా పాత్రాంత్ । తేం గోదా మ్హణూన వాహిలేం జాత్ ॥**
జేం పడే కూపాంత్ । తైసీ న త్యాచీ యోగ్యతా ॥

గోదావరిలో నీరు పూజనీయమౌతుంది; గోతులూ, గుంటలలో నున్న నీటికి పూజనీయములేదు.

32. **సంతరూప గోదావరీ । తేథీల తుమ్హీ ఆహాం వారీ ॥**
ఆమ్హీథిల్లర్, కూప సరోవరీ । మ్హణూని భేద్ తుమ్హాం ఆమ్హాం ॥

ఓసాయీ ! నీవు గోదావరి నదివి. మేము వాగులూ, వంకలు వంటివారము. నీకూ నాకూ యింత తారతమ్యముంది.

33. **ఆమ్హాం వ్హావయా కృతార్థ్ । ఆలేం సాహిజేతుమ్హాం ప్రత్ ॥**
శరణ్ సర్వదా జోడూన హాత్ ।కాంకీం పవిత్రతా తుమ్హాంఠాయీం॥

నీకు సర్వమూ చేసిన మాజీవితాలు ధన్యమౌతాయి. అందువలన మమ్ము నువ్వేబాగుచేయాలి.

34. **పాత్రా ముళేం పవిత్రతా । ఆలీ గోదా-జలాసీ సర్వథా ॥**
నుసత్యా జలాంత్ పాహతాం । తేం ఏకపణేం ఏకచి ॥

గోదావరిలో నుండుట ఆజలాలకు అంత పవిత్రత వచ్చింది. భూమిపై ప్రవహించు జలము మంచి చెడ్డలు నిర్ణయము అనదీగర్భానిదే.

35. **పాత్ర గోదావరీచేం । జేంకాం ఠరలేం పవిత్ర సాచేం ॥**
తేం ఠరణ్యాంత్ భూమీచే । గుణదోష ఝూలేం సాహ్యపహా ॥

మేఘపు బలము కల్మషములేకున్న దానినే గోదావరీ జలమంటారు.

36. **మేఘ గర్జీం చ్యా ఉదకాలా । జో భూమిభాగ్ న బదలవీ భలా ॥**
త్యాచ్ భూమీచ్యా భాగాలా । గోదా మ్హనాలే శాస్త్రవేత్తే ॥

మరియొక స్థలాలలో గలనీరు ఉప్పు, చేదు గుణాలతో ఉంటుంది.

37. **ఇతరత్ర జేం జల పఢలేం । త్యానేం పదగుణా స్వీకారలేం ॥**
రోగీ కఢూ ఖారట ఝూలేం । మూళ చేం గోఢ్ అసూనీ ॥

ఓ సద్గురుసాయీ ! జీవులలో కామక్రోధాదులు అయినివారే సత్పూరులౌతారు.

38. **తైసేం గురువరా ఆహేయేథ్ । షడ్రి పూంచీ న ఘూణ జేథ్ ॥**
త్యా పవిత్ర పిండాప్రత్ । సంత్ అభిధాన్ శోభతసే ॥

యీ పుణ్య పురుషులే గోదావరిని పోలినవారు.

39. **మ్హణూన సంత్ తీ గోదావరీ । మీ మ్హణతోం సాజిరీ ॥**
అవధ్యా జీవాంత్ ఆహే ఖరీ । ఆపులీ శ్రేష్ఠ యోగ్యతా ॥

యీ సత్పురుషులు గోదావరి వంటివారు, యీ జగములో నీవు గొప్ప పవిత్రుడవు.

40. **జగదారంభా పాసూన్ । గోదా ఆహేచ నిర్మాణ్ ॥**
తోయహీ భరలేం పరిపూర్ణ్ । తుటీ నర్ఘాలీ ఆజవరీ ॥

గోదావరి జలమూ తగ్గలేదు. అలాగే శ్రీసాయి భక్తులు యెప్పుడు పిలిస్తే అప్పుడే వస్తారు.

41. **పహా జేవ్హాం రావణాంరీ । యేతా ఝూలా గోదాతీరీం ॥**
త్యావేళచేం తేథీల్ వారీ । టికే కోఠూన్ ఆజవరీ ॥

త్రేతాయుగాన శ్రీరాముడు గోదావరీ స్నానము చేశాడు. ఆనాటి జలము యిప్పుడుందా ?

42. **పాత్ర మాత్ర తేంచ ఉరలేం । జలసాగరా మిళాలేం ॥**
పావిత్ర్య కాయమ రాహిలేం । జలపాత్రాంచేం ఆజవరీ ॥

అయినా నదీగర్భము మాత్రము అలాగేఉంది. గోదావరీ జలము అలాగే సాగరానికి పరుగెత్తుతుంది. పవిత్రత అలాగే ఉంది.

43. **ప్రత్యేక సంవత్సరీం । జునేం జా ఊని నవేం వారీ॥**
యేత పాత్రా భీతరీం । తోచ న్యాయతుమ్హాం ఠాయా ॥

ప్రతివత్సరమూ ప్రాజలము పోయి క్రొత్తది వస్తుంది. అలాగే సర్పురుషులుంటారు.

44. **శతక తేంచ సవంత్సర్ । త్యా శతకాంతీల సాధువర్ ॥**
హేంచ జల సాచార్ । నానా విభూతీ మ్యా లాటా ॥

వందసంవత్సరాల్లో మంచివారు ఉంటారు. మామూలు వారికన్నా వారు తేజోవంతులు. వీరు నదీమధ్యములో నీరులాంటివారు.

45. **యీా సంత రూప గోనేసీ । ప్రతమ సంవత్సరాచీ ॥**
పూర్ ఆలా నిశ్చయేం సీం। సనత్సనక - సనంద నాచా ॥

గోదావరిలో మొదటి ప్రవాహమువంటి దివ్యపురుషులు సనక సనందనాదులు.

46. **మాగూన్ నారద తుంబుర్ ధృవ ప్రహ్లాద బలి నృపవర్**
శబరీ అంగద్ వాయుకుమార్ విదూర్ గోప గోపికా ॥

తరువాత నారద-తుంబుర-ధృవ-ప్రహ్లాద-బలి-శబరి అంగద హనుమ విదరు, గోపాల, గోపికలు.

47. **ఐసే బహూత్ ఆజవరీ । ప్రత్యేక శతకా మా ఝూరీం ॥**
పూర్ణ ఆలే వరచ్యావరీ । తేం వర్ణణ్యా అశక్య మీ ॥

యిలా మళ్లీ మళ్లీ ప్రవాహజలము వంటి గొప్పవారిని గూర్చి నేను చెప్పలేను.

48. **యా సాంప్రతఛ్యా శతకాంత్ । సంత రూప గోదే ప్రత్ ॥**
ఆపణ పూర్ ఆలాంత్ । సాయీా నాతా నిశ్చయేం ॥

సత్పూరులవంటి గౌతమిలో యీా శతాబ్దమందు నీవు తుఫానులాంటి వాడివి శ్రీయీాశ్వర సాయీా !

49. **మ్హణూన్ తుమచ్యా దివ్యచరణాం । మీ కరీతో వందనా ॥**
మహరాజ్ మా ఝ్యా దుర్గుణా । పాహూం నకా కిమ పీహీ ॥

నీ పవిత్ర పాదాలకు వందనాలు. పాపినగు నన్ను విడువకు, కాపాడుము.

50. **మీ హీన దీన అజ్ఞానీ । పాతక్యాంచా శిఖామణీ ॥**
యుక్త అవఘ్యా కులక్షనాంనీం । పరీ ఆవ్హేర్ కరూం నకా ॥

సాయిశ్వరా! దీనహీనుడను, పాపిని, దుర్మార్గుడను, అస్యత్యపరుడను, అట్టి నన్ను వీడవద్దని ప్రార్థన.

51. **లోహా అంగించే దోష్ । మనా న ఆణీ పరీస్ ॥**
గాంవీంచ్యా లేంఢ్యా ఓహోళాస్ । గోదా న లావీ పరత పూని ॥

మురికి కాలవుల నీరు గోదారి లెక్కచేక, తనలో యెలా కలుపు కొంటుందో! పరశువేది లోహాల కల్మషము పట్టించుకోదు. నీవు పరశువేదివి.

52. **మాఝ్యా మధీల్ అవఘీ ఘూణ్ । ఆపుల్యా కృపా కటాక్షేం కరూన్ ॥**
కరా కరా వేగేం హరణ్ । హీచ వినంతీ దాసాచీ ॥

శ్రీ సాయీా! నాదోషాలు పోద్రోలు. తక్షనముచేసి నన్ను రక్షించుము.

53. **పరిసాచా సంగ హో ఊన్ । లోహచేం తేం లోహపణ్ ॥**
జరీ స హోయ గురువరా హరణ్ । తరీ హీనత్వ పరిసాసీ ॥

పరశువేదిని తాకిన ఇనుము ఇనుముగా ఉన్న అది పరశువేదిదే తప్పు. మాపాపాలు నీవే బాపాలి బాబా !

54. మలా పాపీ తేవూం నకా । ఆపణ హీనత్వ ఘే ఊం నకా ।
ఆపణ పరీస మీ లోమ దేఖా । మార్ఖీ చాడ్ ఆపణాతేం ॥

నన్నిలాగే ఉంచకు. నీవు పశువేదివి. ఇనప ముక్కనునేను, నా యోగము నీహస్తములో ఉంది.

55. బాలక్ అపరాధ సదైవ కరితేం । పరీ న మాతా రాగావతే ॥
హేం ఆణూన ధ్యానాతేం । కృపాప్రసాద కరావా ॥

అల్లరిపిల్లలనే తల్లి ఆదుకుంటుంది. అలాగే నీవు నన్ను కోపించకు.

56. హే సాయీనాథ సద్గురు । తూంచ మార్ఝా కల్పతరు ॥
భవాబ్ధీం భవ్య తారూం । తూంచ అససీ నిశ్చయేం ॥

సాయీగురూ ! నీవు కల్పవృక్షానివి. నాపాపకూపాన్ని దాటించు.

57. తూం కామధేనూ చింతామణీ ।తూం జ్ఞాన-నభీంచా వాసరమణీ ॥
తూం సద్గుణాంబీ భవ్య ఖాణీ । అధవా సోపాన స్వర్గీ చా॥

శ్రీ సాయీ! కోరికలు తీరుస్తుంది కామధేనువు. చింతామణివి. భాస్కరునివంటి వాడవు. సద్గుణ గనివి. నన్ను కటాక్షించు.

58. హే పుణ్యవంతా పరమపావనా । హే శాంతమూర్తీ ఆనందఘనా ॥
హే చిత్స్వరూపా పరిపూర్ణా । హే బేధ రహితా జ్ఞాన సింధో ॥

పరమ ధర్మవర్తీ ! ఆనందా ! సచ్చిదానందా ! చిత్స్వరూపా! జ్ఞాననిధీ! నన్ను బ్రోవుము.

59. హే విజ్ఞాన మూర్తీ నరోత్తమా హే క్షమా శాంతీచ్యా నివాస ధామా ॥
హే భక్త జనాంచ్యా విశ్రామా । ప్రసీద ప్రసీద మజప్రతీ ॥

విజ్ఞానమూర్తీ! క్షమాధామా ! శరణాగత వత్సలా మమ్ముబ్రోవుము.

60. తూంచ సద్గురు మఛ్చిందర్ । తూంచ మహాత్మా జాలందర్ ॥
తూం నివృత్తి నాథ్ జ్ఞానేశ్వర్ । కబీర్ శేఖ్ నాథ్ తూం ॥

సాయీ ! సద్గురు మచ్ఛీంద్రా! జలాధరుడవు. జ్ఞాన యీశ్వరుడవు. నీవు కబీరు దాసువు. ఏకనాధుడవు నీవే !

61. తూంచ బోధలా సావంతా । తూంచ రామదాస్ తత్త్వతాం ॥
తూంచ తుకారామ సాయి నాథా । తూంచ సఖా మాణిక్ ప్రభు ॥

నీవు సమర్ధరామదాసువు. సామంతుడవు. మాణిక్య ప్రభువు నీవే.

62. యా ఆపుల్యా అవతారాచీ । పరీ ఆహే అగమ్య సాచీ ॥
ఓళఖ్ ఆపుల్యా జాతీ చీ । హో ఊం నదేతాం కవణాతేం ॥

నీ అవతారం అద్భుతము. నీకుల గోత్ర, తల్లీ, తండ్రీ! నీది యిదంతా అతిగోప్యము.

63. కోణీ ఆపనాం మ్హణతీ యవన్ । కోణీ మ్హణతీ బ్రాహ్మణ్ ॥
ఐసీ కృష్ణా సమాన్ । లీలా ఆపణ్ మాండిలీ ॥

సత్కులమనీ, బ్రహ్మమువనీ అనేకరకాలు నిన్ననుకుంటారు. శ్రీకృష్ణలీలలుగా నీవు ప్రదర్శిస్తావు.

64. శ్రీకృష్ణాస పాహూన్ । నానా ప్రకారేం వదలే జన్ ॥
కోణీ మ్హణాలే యదుభూషణ్ । కోణీ మ్హణాలే గురాఖీ ॥

కృష్ణుని గొల్లవానిగా కొందరంటే కొందరు పసులకాపరిగా, అవతారపురుషునిగా కొందరు అంటారు. నిన్నూ అలాగే భావిస్తారు శ్రీసాయినాథ.

65. యశోదా మ్హణే సుకుమార బాల్ । కంస మ్హణే మహాకాళ్ ॥
ఉద్ధవ మ్హణే ప్రేమళ్ । అర్జున మ్హణే జ్ఞానజేటీ ॥

శ్రీకృష్ణుడు యశోదతనయుడు. యముడు కంసరక్కసునికి, ఉద్ధవునికి సన్మిత్రుడు. అర్జునునకు సంపూర్ణ పరబ్రహ్మం.

66. తైసేం గురువరా ఆపణాంసీ । జేం జ్యాచ్యా మనాసీం ॥
యోగ్య వాటేల నిశ్చయేం సీం । తేం తేం తుమ్హాం మ్హణతసేం ॥

పరమ పావనసాయీ! నిన్ను యెలాకొలిస్తే ఆభాగ్యాలు వారందుతారు.

67. మసీద ఆపులేం వసతిస్థాన్ । వింధా వాంచూన్ అసతీకాన్ ॥
ఫాత్యాచ్యా తహా పాహూన్ । యవన మ్హణణేం భాగ తుమ్హాం ॥

మశీదు నివాసము, చెవులకు రంధ్రాల్లేవు, “పాతియా” పఠన చేయడం వలన నిన్ను మహమ్మదీయుడంటారు.

68. **తైసీ అగ్నీచీ ఉపాసనా । పాహూని ఆపులీ దయాధనా ॥**
నిశ్చయ హోత ఆముచ్యామనా । కీం ఆపణ హిందూ మ్హణూనీ ॥

ధునిపేర నీవు నిత్యాగ్ని హోత్రిదిగా మేము హిందువుగా భావిస్తాము.

69. **పరీభేద హే వ్యావహారిక్ । యాం తేం చాహతీల తార్కిక్ ॥**
పరీ జిజ్ఞాసూ భావిక్ । త్యాం న వాటే మహత్వయాంచే ॥

నీవెవరో మా పోలికలకందుదువా? జ్ఞానులు మాత్రము నిన్ను పరబ్రహ్మముగానే పూజిస్తారు.

70. **ఆపులీ ఆహే బ్రామ్హస్థితీ జాతగోత నా ఆపణాంప్రతీ॥**
ఆపణ అవఘ్యాంచే గురుమూర్తీ । ఆహాం ఆద్య కారణ్ ॥

నీవు కుల మత దేశాలకు అందవు. నీవు సద్గురు మహోన్నతుడవు. సృష్టి అంతకూ ఆధారము సాయీ నీవే.

71. **యవన-హిందూంచేం విపటఆలేం।మ్హణూన తద్దైక్య కరణ్యాభలేం ।**
మశీద- అగ్నిలా స్వీకారిలేం । లీలా భక్తాంస్ దావావయా ॥

హిందువుల మహమ్మదీయుల కలపాలని సర్వమానవత్వమును సంరక్షించడానికి మశీదందు నిత్యహోమాగ్నిని నెలకొల్పావు.

72. **ఆపణ జాత గోతాతీత । సద్వస్తు జీకాం సతూ ॥**
తీచ తుమ్హీ సాక్షాతూ । తర్కాతీత సాచాకీం ॥

శ్రీసాయిగురూ ! నీవు కులగోత్రాలకు అందుతావా ? స్వయంభువవు. పరబ్రహ్మవు.

73. **తర్కవితర్కాంచేం ఘోడేం । చాలలేం కిఠీ ఆపణాం పుఢేం ॥**
తేథేం మాఝే బాపుడే । శబ్ద టికతీల కోఠునీ ॥

తర్కవితర్క కలతార్కికులు నిన్ను చేరలేదు. ఎదతెగని నమ్మిక భక్తి నీనామజపము వలన నీవు మమ్మురక్షిస్తావు.

74. **పరీపాహునీ తుమ్హాంలా। మౌన న యే ధరితాం మలా ॥**
కాం కీం శబ్ద హేచ స్తుతీలా । సాహిత్య ఆహేత్ వ్యవహారీం ॥

నీ దగ్గర మౌనము పనికిరాదు. నా హృదయమునుండి వచ్చిన శబ్దాలే నీ స్తుతి నుతియేగాక !

75. **మ్హణూన శబ్దే కరూన్ । జేం జేం హోఈల వర్ణన్ ॥**
తేం తేం సద్వదా కరీన్ । ఆపుల్యా కృపా ప్రసాదేం ॥

నీవు యిచ్చినన నాశబ్దశక్తిచేత నిన్ను నుతించుతాను. నీవుశక్తి యీ యిక యున్న మూగనౌతాను.

76. **సంతాంచీ యోగ్యతాభలీ । దేహూవాన్ ఆగలీ ॥**
అజాదు జూస్ నాహీం ముళీం । స్థాన జవళ సాధూంచ్యా ॥

